
# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

16లో...



నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 16, నవంబర్ 2025 16 పేజీలు




# భూముల రీ సర్వేకు సన్నద్ధం

2 లో..

- నోటిఫికేషన్ విడుదల
- ఖరారు కాని టెండర్లు
- పైలెట్ ప్రాజెక్టుగా 14 గ్రామాల ఎంపిక
- మార్గదర్శకాల ప్రకారం సర్వే
- భూ వివాదాల పరిష్కారానికై చర్యలు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ఎన్ని చట్టాలు తెచ్చినా, రెవెన్యూ శాఖలో పలు సంస్కరణలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నప్పటికీ భూ వివాదాల సమస్య ఎక్కడో ఒకచోట ఏర్పడుతూనే ఉంది. ఈ వివాదాలు గ్రామస్థాయి నుండి మండల స్థాయి రెవెన్యూ కార్యాలయానికి, పోలీస్ స్టేషన్ ల వరకు వెళ్లడంతో పాటు న్యాయస్థానాలను కూడా ఆశ్రయించిన వారు ఎంతోమంది ఉన్నారు. ఇప్పటికీ భూ వివాదాల సమస్య కొనసాగుతూనే ఉంది. మండల స్థాయిలో రెవెన్యూ అధికారులకు ఈ వివాదాలు తలనొప్పిగా మారాయి. ధరణి పోర్టల్ ద్వారా ఎంతో మంది రైతులు నష్టపోయారని, ఇబ్బందులకు గురయ్యారని కాంగ్రెస్ ప్రభుత్వము సదర్ పోర్టల్ ను తీసివేసింది. భూభారతి చట్టం ద్వారా కొత్త పోర్టల్ ప్రవేశపెట్టి అమలు చేస్తుంది.





## పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ

*నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 15*

16లో...

# భీమా ఇవ్వని బీమా

2 లో..



కోట్లల్లో పేరుకుపోతున్న బకాయిలు

- బీమా పరిహారం చెల్లింపులకు తప్పని నిధుల కటకట
- పరిహారం కోసం చెప్పులరిగేలాతిరుగుతున్న బాధితులు

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయిన అన్నదాతలకు అక్కుచేర్చుకోవాల్సిన భీమా పథకం నిధుల లేమితో కొట్టుమిట్టాడుతుంది. గబీఆర్ఎస్ ప్రభుత్వం సెంటు భూమి ఉండి పట్టాదారు పాస్పుస్తకాలు కలిగిప్రతి రైతు కుటుంబానికి రూ. 5లక్షల భీమా పరిహారం చెల్లించేలా స్పష్టమైనమార్గదర్శకాలను జారీ చేసింది. ఇదే పథకాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంయథావిధిగా కొనసాగింపు వైపే అడుగులు వేసింది. 2018లో 99,753మంది రైతు భీమా పథకంలో నమోదు కాగా అందులో 568 మందియాదాద్రి భువనగిరి జిల్లాలో చనిపోతే అందుకు సంబంధించిన 568మందికి, ఒక్కొక్కరికి రూ. 5లక్షల చొప్పున 28.40కోట్లు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో 17 మంది చిన్నారులకు అస్వస్థత

వైరల్ ఫీవర్ కారణం హాస్పటల్ సూపర్డెంట్ భాను ప్రసాద్ నాయక్



*హాలియా(నాగార్జునసాగర్) ప్రభాతవార్త నవంబర్ 15*

3లో...

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లోని కమల నెహ్రూ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 17 మంది చిన్నారులు శుక్రవారం రాత్రి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.

# భూముల రీ సర్వేకు సన్నద్ధం

## నోటిఫికేషన్ విడుదల

## ఖరారు కాని టెండర్లు

## పైలెట్ ప్రాజెక్టుగా 14 గ్రామాల ఎంపిక

## మార్గదర్శకాల ప్రకారం సర్వే

## భూ వివాదాల పరిష్కారానికై చర్యలు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ఎన్ని చట్టాలు తెచ్చినా, రెవెన్యూ శాఖలో పలు సంస్కరణలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నప్పటికీ భూ వివాదాల సమస్య ఎక్కడో ఒకచోట ఏర్పడుతూనే ఉంది. ఈ వివాదాలు గ్రామస్థాయి నుండి మండల స్థాయి రెవెన్యూ కార్యాలయానికి, పోలీస్ స్టేషన్ ల వరకు వెళ్లడంతో పాటు న్యాయస్థానాలను కూడా ఆశ్రయించిన వారు ఎంతోమంది ఉన్నారు. ఇప్పటికీ భూ వివాదాల సమస్య కొనసాగుతూనే ఉంది. మండల స్థాయిలో రెవెన్యూ అధికారులకు ఈ వివాదాలు తలనొప్పిగా మారాయి. ధరణి పోర్టల్ ద్వారా ఎంతో మంది రైతులు నష్టపోయారని, ఇబ్బందులకు గురయ్యారని కాంగ్రెస్ ప్రభుత్వము సదర్ పోర్టల్ ను తీసివేసింది. భూభారతి చట్టం ద్వారా కొత్త పోర్టల్ ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. భూవివాదాలు తలెత్తకుండా అంతా సాఫీగా జరిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ అక్కడక్కడ భూ వివాదాల సమస్య ఏర్పడుతూనే ఉంది. భూ వివాదాలతో ఘర్షణలు సైతం జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. పోలీస్ స్టేషన్లకు భూ పంచాయతీలు చేరడంతో పోలీసులు కేసులు కూడా నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వము మరోసారి భూ సమస్యల పరిష్కారానికై భూముల డిజిటల్ రీ సర్వే నిర్వహించేందుకు నిర్ణయించింది. అందులో భాగంగానే భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు ఏర్పడకుండా భూముల క్రయవిక్రయాలు జరిగేలా నక్షలను తయారు చేయనున్నారు. ఈ క్రమంలోనే సూర్యాపేట జిల్లాలోని పైలెట్ ప్రాజెక్టు కింద 8 మండలాల్లో 14 గ్రామాలను ఎంపిక చేశారు. సదరు 14 గ్రామాలలో భూముల డిజిటల్ రీ సర్వే ముందుగా ప్రారంభిస్తారు. ఈ మేరకు అధికారులు నోటిఫికేషన్ కూడా జారీ చేశారు. టెండర్లు ఖరారు కావలసి ఉందని అధికారులు అంటున్నారు. టెండర్లు ఖరారు కాగానే ప్రభుత్వము జారీ చేసిన మార్గదర్శకాల మేరకు భూముల డిజిటల్ రీ సర్వే ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా 14 గ్రామాలను ఎంపిక చేసిన అధికారులు జిల్లాలో మరో 70 గ్రామాలను భూముల డిజిటల్ రీ సర్వేకు గాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా భూముల డిజిటల్ రీ సర్వే నిమిత్తం పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామాలను ఎంపిక చేశారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో డిజిటల్ రీ సర్వే నిమిత్తం నోటిఫికేషన్ జారీ చేసి టెండర్లు ఖరారు చేసే పనిలో అధికారులు ఉన్నారు. దశలవారీగా అన్ని గ్రామాలలో భూముల డిజిటల్ రీ సర్వే చేయనున్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు, నల్లగొండ జిల్లాలో 33 మండలాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు ఉన్నాయి. ఆయా మండలాల్లో ముందుగా పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామాలను ఎంపిక చేసి టెండర్లు ఖరారు కాగానే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దశలవారీగా భూముల డిజిటల్ రీ సర్వే చేపట్టి భూ వివాదాలకు ముగింపు పలకనున్నారు. సూర్యాపేట జిల్లాలోని నడిగూడెం మండలంలో కాగిత రామచంద్రపురం, నడిగూడెం గ్రామాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. గరిడేపల్లి మండలంలో కల్మల్పల్లి, గానుగ బండ, సర్వారం గ్రామాలను ఎంపిక చేశారు. హుజూర్నగర్ మండలంలో లింగగిరి, అమరవరం, లకారం గ్రామాలను, అనంతగిరి మండలంలో వాయల సింగారం, గొండ్రియాల, చిలుకూరు మండలంలో చిలుకూరు, మునగాల మండలంలో రేపాల, జాజిరెడ్డిగూడెం మండలంలో జాజిరెడ్డిగూడెం, సూర్యాపేట మండలంలో యండ్లపల్లి గ్రామాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో సర్వే నెంబర్ల వారీగా సర్వే చేసి రైతుల కమతాలు, సరిహద్దులను ముందుగా ఖరారు చేస్తారు. ఆ తర్వాత ల్యాండ్ పార్ట్ మ్యాప్ రూపొందించి ఆన్లైన్ లో పొందుపరుస్తారు. భూ వివరాలు, అక్షాంశ, రేఖాంశాల సమాచారం ముద్రిస్తారు. రెవెన్యూ గ్రామంలో రైతుకున్న వివిధ సర్వే నెంబర్లలోని భూములను ఒక చోట చేర్చి భూధార్ నంబర్ కేటాయిస్తారు. 30 సంవత్సరాలకు ఒకసారి భూముల రీ సర్వే జరగాల్సి ఉంది. కొంతకాలంగా డిజిటల్ రీ సర్వే కొనసాగకపోవడంతో భూముల వివాదాల సమస్య అధికమైంది. రికార్డులలో సర్వే నెంబర్లు, బై నంబర్లు సక్రమంగా లేకపోవడంతో అధికారులకు ఇబ్బందిగానే మారింది. రికార్డులు పరిశీలిస్తే ఒక విధంగా గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో భూములను చూస్తే మరో విధంగా ఉండటంతో ఏమి చేయాలో అధికారులకు అర్థం కాని పరిస్థితి నెలకొంది. భూ వివాదాలను పరిష్కరించలేని పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే భూముల డిజిటల్ రీ సర్వే చేపట్టి భవిష్యత్తులో వివాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. భూభారతి చట్టం పై రైతులకు విశ్వాసం కలిగేలా, పటిష్టంగా చట్టాన్ని అమలు చేసేందుకు గాను ప్రభుత్వము భూముల డిజిటల్ రీ సర్వే కొనసాగించేందుకు నిర్ణయించింది. ముందుగా రాష్ట్రవ్యాప్తంగా నక్షలు లేని ఐదు గ్రామాలను ఎంపిక చేసి ఈ డిజిటల్ సర్వేను విజయవంతంగా పూర్తి చేయడంతో తిరిగి రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో పైలెట్ ప్రాజెక్టు కింద మొదట విడుదల కొన్ని గ్రామాలను ఎంపిక చేసి ఈ డిజిటల్ రీ సర్వే చేపట్టి వివాదాలు తలెత్తకుండా చూసేందుకు ప్రభుత్వము ముందుచూపుతో ముందుకెళ్తుంది. రికార్డుల శాఖ, భూమి కొలతలు ఆధ్వర్యంలో భూముల రీ సర్వే కార్యక్రమాన్ని శాస్త్రీయమైన పద్ధతిలో నిర్వహించేందుకు ప్రభుత్వము సన్నద్ధమవుతుంది. ఈ మేరకు సర్వేయర్లకు సంబంధిత శాఖ ఉన్నతాధికారులు హైదరాబాదులో శిక్షణ కూడా ఇచ్చారు. సర్వే నిమిత్తం శాటిలైట్ సహకారం కూడా తీసుకోనున్నారు. జిఐఎస్ పద్ధతిలో పాత రికార్డుల ఆధారంగా పట్టాలను పరిశీలించి రీ సర్వే చేపడతామని అధికారులు అంటున్నారు. టెండర్ల ప్రక్రియ కొనసాగుతుంది. పూర్తికాగానే ప్రభుత్వ సర్వేయర్లతోపాటు లైసెన్సుడు సర్వేయర్ల ను కూడా ఉపయోగించుకునేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వము లైసెన్సుడు సర్వేయర్లను నియమించిన సంగతి తెలిసిందే. మండలాల్లో సర్వేయర్ల కొరత ఉండటంతో ప్రభుత్వము లైసెన్సుడు సర్వేయర్లను నియమించి భూముల సర్వే నిమిత్తం మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో జిపిఏ లను కూడా నియమించిన సంగతి తెలిసిందే. క్లస్టర్ గ్రామాల వారీగా జిపిఏలు విధులను నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో రెవెన్యూ రికార్డులపై అవగాహన పెంపొందించుకుంటున్నారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో భూములను పరిశీలిస్తూ వివాదాలు తలెత్తితే రికార్డులను పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. గత ప్రభుత్వము వీఆర్వోల వ్యవస్థను రద్దు చేయగా క్షేత్రస్థాయిలో భూములకు సంబంధించి సమస్యలు ఏర్పడ్డాయి. తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వీఆర్వోల వ్యవస్థకు బదులు జిపిఏ లను నియమించి గ్రామాల్లో అందుబాటులో ఉంచారు. ప్రస్తుతం జరపాలనుకున్న భూముల డిజిటల్ రీ సర్వే సందర్భంగా జిపిఏ లు గ్రామాల్లో అందుబాటులో ఉండటం కొంతమేరకు ఇబ్బందులు తొలగనున్నాయి. ఇప్పటికే భూములపై అవగాహన కల్పించుకున్న జిపిఏ లు డిజిటల్ డి సర్వేకు ఉపయోగపడతారు. ఏది ఏమైనాప్పటికీ ప్రభుత్వము భూభారతి చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు భూ వివాదాల సమస్యలు ఏర్పడకుండా ఉండేందుకు భూముల డిజిటల్ రీ సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం తో వివాదాలు సమసిపోవడంతో పాటు రైతుల ఇబ్బందులు తొలగనున్నాయి.

# బాల్యవివాహాల నిర్మూలన అందరి బాధ్యత

### ఐసీడీఎస్ మునుగోడు ప్రాజెక్టు సీడీపీవో లావణ్య కుమారి

*చిట్యాల రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త :*

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని, వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐసీడీఎస్ మునుగోడు ప్రాజెక్టు సీడీపీవో లావణ్య కుమారి అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి, వనిపాకల గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, బాలకార్మికుల నిర్మూలన, గంజాయి, శిశు విక్రయాలు, బాలికల అక్రమ రవాణా, మత్తు పదార్థాల వినియోగం, వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పెద్దకాపర్తిలో సీడీపీవో లావణ్య కుమారి, వనిపాకలలో సూపర్వైజర్ సునీత, ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ శోభారాణిలు పాల్గొని మాట్లాడారు. బాలికల అక్రమరవాణా చట్టరీత్యా నేరమని.. సమాజంలో మార్పు తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. శిశువును అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని, పిల్లలు కావాలనుకున్న వారెవరైనా సరే చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని తెలిపారు. ఆడపిల్లలకు చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల శారీరకంగా అనారోగ్యం పాలవుతారన్నారు. మానసిక రుగ్మతలకు కూడా గురవుతారన్నారు. ప్రసవ సమయంలో ప్రాణాలు కూడా కోల్పోయేప్రమాదం ఉందన్నారు. కావున ఎవరూ బాల్యవివాహాలు చేయరాదని తెలిపారు. ఎవరైనా బాల్యవివాహాలు చేసినా, ప్రోత్సహించిన చట్టప్రకారం రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ. లక్ష జరిమానా విధించబడుతుందని పేర్కొన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే టోల్ఫ్రీ నంబర్లు 1098, 100, 1908, 181లకు సమాచారం అందించాలని సూచించారు. బడి ఈడు పిల్లలు ఎవ్వరూ బయట ఉండొద్దని, బడిలోనే ఉండాలని, క్రమశిక్షణగా చదువు కొనసాగించి ఉన్నత స్థానాల్లో ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, దంతూరి సైదులు గౌడ్, ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగమణి, అంగన్వాడీ టీచర్లు సుజాత, గీత, సత్యవతి, మేడి జానకమ్మ, ఉపాధ్యాయులు చొల్లేటి నరసింహ చారి, వీవోఏ గుడిసె పద్మ, ఆశాకార్యకర్తలు బి. లక్ష్మి, బి. నీరజ తదితరులు పాల్గొన్నారు.




# భీమా ఇవ్వని భీమా

### బీమా పరిహారం చెల్లింపులకు తప్పని నిధుల కటకట

### కోట్లలో పేరుకుపోతున్న బకాయిలు

### పరిహారం కోసం చెప్పులరిగేలాతిరుగుతున్న బాధితులు

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయిన అన్నదాతలకు అక్కుచేర్చుకోవాల్సి న భీమా పథకం నిధుల లేమితో కొట్టుమిట్టాడుతుంది. గబీఆర్ఎస్ ప్రభుత్వం సెంటు భూమి ఉండి పట్టాదారు పాస్పుస్తకాలు కలిగిప్రతి రైతు కుటుంబానికి రూ. 5లక్షల భీమా పరిహారం చెల్లించేలా స్పష్టమైనమార్గదర్శకాలను జారీ చేసింది. ఇదే పథకాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంయధావిధిగా కొనసాగింపు వైపే అడుగులు వేసింది. 2018లో 99,753మంది రైతు భీమా పథకంలో నమోదు కాగా అందులో 568 మందియాదాద్రి భువనగిరి జిల్లాలో చనిపోతే అందుకు సంబంధించిన 568మందికి, ఒక్కొక్కరికి రూ. 5లక్షల చొప్పున 28.40కోట్లు, 2019లో97,593 మంది భీమా పథకంలో నమోదు కాగా అందులో 563మంది చనిపోతే ఒక్కొక్కరికి రూ. 5లక్షల చొప్పున 28.15కోట్లు, 2020లో 1,14,096 మంది రైతులు రైతు భీమా పథకంలో నమోదు అయితేఅందులో 785 మంది చనిపోతే అందులో ఒక్కొక్కరికి రూ. 5లక్షల చొప్పు39.25కోట్లు, 2021వ సంవత్సరంలో రూ.1,10,223 మంది రైతుభీమాలో నమోదు అయితే అందులో 598మంది చనిపోతే 597 మందికిఒక్కొక్కరికి రూ. 5లక్షల చొప్పున రూ.29. 85కోట్లు, 2022సంవత్సరంలో 1,19,612 మంది రైతులు రైతు భీమాలో నమోదు అయితేఅందులో 598 మంది చనిపోతేఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున 28.90కోట్లు, 2023వ సంవత్సరంలో 1,31,185 మంది రైతుభీమాలో నమోదుఅయితే అందులో 641 మంది చనిపోతే 639మందికి మాత్రమేఒక్కొక్కరికి రూ. 5లక్షల చొప్పున 31.65 కోట్లు, 2024వ సంవత్సరంలో1,35,869 మంది రైతులు రైతు భీమా పథకంలో నమోదు అయితేఅందులో 696 మంది చనిపోతే కేవలం 673మందికి మాత్రమేఒక్కొక్కరికి రూ. 5లక్షల చొప్పున 33.65కోట్ల నిధులను రైతుకుటుంబాలకు పంపిణీ చేశారు. 2025 సంవత్సరంలో 1,36,853 మంది చేసుకుంటే అందులో 149 మంది చనిపోతే కేవలం 51 మందికి మాత్రమే భీమా పరిహారం కింద ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున 2.25 కోట్ల ను పరిహార కింద చెల్లించారు. వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో2018 నుంచి 2025 సంవత్సరాల మధ్యకాలంలో 4598మంది రైతులుచనిపోతే 4474 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 5లక్షల చొప్పు223.70కోట్ల నిధులు రైతు కుటుంబాలకు భీమా పరిహారం చెల్లించినట్లుఅధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నప్పటికి మరో 124 రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున సుమారుగా రూ6.20 కోట్ల నిధులు రైతు కుటుంబాలకు భీమా పరిహారంచెల్లింపులు జరగాల్సి ఉంది. ప్రభుత్వం కొండంత లక్ష్యంతో రైతు భీమాపథకానికి అంకురార్పణ చేస్తే ముచ్చటగా మూడేళ్ల గడిచిపోతున్న అనేకమంది లబ్ధిదారుల కుటుంబాలకు బీమా పథకం కింద పరిహారం చెల్లించాల్సి ఉంది . నిధుల లేమితో భీమా పథకంకింద చెల్లింపులు నిలిచిపోవడంతో బాధితుల కుటుంబాలు నిత్యం ప్రభుత్వాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సి న దుస్థితి దాపురించినాకనికరం చూపే నాధుడే కరువయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులుస్పందించి రైతు భీమా పథకం కింద పెండింగ్ లో ఉన్న బకాయి రైతుభీమా పథకం పరిహారం చెల్లించి బాధిత కుటుంబాలను అక్కుచేర్చుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.


# నాగార్జునసాగర్ ప్రభుత్వ హాస్పిటల్లో 17 మంది చిన్నారులకు అస్వస్థత

వైరల్ ఫెవర్ కారణం హాస్పటల్ సూపర్డెంట్ భాను ప్రసాద్ నాయక్









**హాలియా(నాగార్జునసాగర్) ప్రభాతవార్త నవంబర్ 15** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లోని కమల నెహ్రూ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న 17 మంది చిన్నారులు శుక్రవారం రాత్రి తీవ్ర అస్వస్థతకు గుంయ్యారు. చిన్నారుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాల్లోని వివిధ గిరిజన తండాలకు, గ్రామాలకు చెందిన సుమారు 17 మంది చిన్నారులు చలి జ్వరం వాంతులతో శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో వైద్యం కోసం నాగార్జున సాగర్ కమల నెహ్రూ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో చిన్నారులను పరీక్షించిన వైద్య సిబ్బంది చలి జ్వరం, వాంతులను తగ్గించేందుకు గ్లూకోజ్ బాటిల్ లో కలిపి ఇంజక్షన్లను ఇచ్చారు. ఆ తర్వాత కొద్దిసేపటికి చిన్నారులంతా ఒక్కసారిగా అస్వస్థతకు లోనయ్యారు. దీంతో ఆందోళన గురైన చిన్నారుల తల్లిదండ్రులు వైద్య సిబ్బందిపై వాగు వాగ్వాదానికి దిగారు. విషయం తెలుసుకున్న హాస్పిటల్ సూపరిండెంట్ భాను ప్రసాద్ నాయక్ వెంటనే డ్యూటీ డాక్టర్లను అప్రమత్తం చేసి మెరుగైన వైద్యం అందించి చిన్నారుల కండిషన్ అదుపులోకి తీసుకువచ్చారు. సుమారు 10 ఏళ్ల వయసు లోపు కలిగిన 17 మంది చిన్నారులు అకస్మాత్తుగా అస్వస్థకుగురి కావడంతో చిన్నారుల తల్లిదండ్రులు హాస్పటల్ సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురయ్యారు . హాస్పిటల్ వైద్య సిబ్బంది వెంటనే అలర్ట్ కావడంతో చిన్నారులను ఐసీయూ లో ఉంచి ట్రీట్మెంట్ అందిస్తున్నారు. కాగా ప్రస్తుతం చిన్నారుల పరిస్థితి మెరుగ్గా ఉంది. ఈ విషయంపై హాస్పిటల్స్ సూపర్డెంట్ భాను ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ వైరల్ ఫీవర్ కారణంగా చిన్నారులు చలి జ్వరం వాంతులతో బాధపడుతూ హాస్పిట్ లకు వచ్చారు. వైరల్ ఫీవర్ వచ్చిన చిన్నారులకు ఏడు రోజులపాటు మెడిసిన్ వాడాల్సి ఉంటుంది. కానీ తల్లిదండ్రులు చిన్నారులకు సరిగ్గా మెడిసిన్ కోర్సు వాడకపోవడంతో తీవ్ర అస్వస్థకు గురయ్యారు. వైద్య సిబ్బంది సకాలంలో మెరుగైన ట్రీట్మెంట్ అందించడంతో చిన్నారులు అందరూ సేఫ్ గా ఉన్నారని ఆయన చెప్పారు..

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవమును విజయవంతం చేయండి

**మత్స్యకారుల దినోత్సవం గోడ పత్రిక ఆవిష్కరణ**
**ఈనెల 21 ముదిరాజులు మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలి**
**ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు వెలుగు రవిగుర్రంపోడు**



**(పెద్ద అడిశర్లపల్లి)15 నవంబర్ ప్రభాతవార్త:** ఈనెల 21న తెలంగాణ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వేడుకలను ముదిరాజులందరూ ప్రతి గ్రామంలో ముదిరాజ్ జెండాను ఎగరవేసి మత్స్యకారుల దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు వెలుగు రవి పిలుపు నిచ్చారు, శుక్రవారం నాడు నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు జిల్లాబోయిన యాదయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అతిథిలు హాజరైన జిల్లా అధ్యక్షులు వెలుగు రవి ముదిరాజ్, జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ కనుకు వెంకట నారాయణ ముదిరాజ్ హాజరై ముదిరాజుల గోడ పత్రికలను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్టమొదటి సారి ముదిరాజులే మత్స్యకారులు అనే నినాదంతో ప్రపంచమత్స్యకారుల దినోత్సవం నవంబర్ 21.2014 నాడు ఆవిర్ణవించిందని " తెలంగాణ ముదిరాజ్ మహాసభ" ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు ప్రభుత్వంను మెప్పించి,ఒప్పించి తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల జీవితాలలో గణనీయ మార్పులు తీసుకొనివచ్చిన తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ , తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రతి ముదిరాజ్ గుండెను తాకిందని దాంట్లో ఎటువంటి సందేహం లేదని అన్నారు .గత 68 సంవత్సరాలకు భిన్నంగా 11 సంవత్సరాల ప్రయాణంలో సాధించినవి.కొన్నయినా సాధించాల్సింది ఎంతో ఉందని అందుకోసం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండాను ముదిరాజుల ఎజెండాను బలంగా ముందుకు తీసుకొనిపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు .తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం తెలంగాణ మత్స్య కోఆపరేటివ్ ఫెడరేషన్కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్ మరియు పాలక మండలిని నియమించాలి.గ్రామ మరియు జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి . తెలంగాణ మత్స్య శాఖకు 3000 కోట్ల రూపాయలు కేటాయించి వివిధ పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలి . మత్స్యకారుల భరోసా కార్యక్రమం ప్రారంభించి ప్రతి సొసైటీకి ఉచిత చేప పిల్లల బదులుగా నగదు బదిలీ చేయాలని అన్నారు . గౌడ కులస్తులకు మరియు నేతన్నలకు 50 సంవత్సరాలకు ఇస్తున్న వృద్ధాప్య పెన్షన్లను మత్స్యకారులకు కూడా 50 సంవత్సరాలకే వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ మహాసభ నాయకులు, జి రాములు, జినుకల లింగయ్య. సొసైటీ అధ్యక్షులు సైదులు, బద్రి బిక్షం, బద్రి శివ, గుండెబోయిన లింగయ్య, కృష్ణ, వెంకన్న, శ్రీను, నాగేష్, పరమేష్, గణేష్, తదిరులు పాల్గొన్నారు

# నేడు చేతిలో చెయ్యేసి పెళ్లి కథల పుస్తకావిష్కరణ




**చిట్యాల రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త :** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కవి, రచయిత పెరుమాళ్ళ ఆనంద్ ఇటీవల తన కుమారుడి పెళ్లి సందర్భంగా రచించిన చేతిలో చెయ్యేసి పెళ్లి కథల సంకలనం నేడు (ఈనెల 16న ఆదివారం) నల్గొండలోని యూటీఎఫ్ భవన్ లో ఉదయం10 గంటలకు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు, గ్రంథావిష్కర్త డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిలు ఆవిష్కరించనున్నారని సృజన సాహితీ ప్రధానకార్యదర్శి డా. సాగర్ల సత్తయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు డా. తండు కృష్ణ కౌండిన్య, మేరెడ్డి యాదగిరి రెడ్డి, కుకుడాల గోవర్ధన్, డా. ఉప్పల పద్మ తదితరులు హాజరుకానున్నారని, జిల్లాలోని కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నేరాలు-దారుణాలు

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎస్పీ నరసింహ



**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)** సూర్యాపేట రూరల్ పరిధి టేకుమట్ల నుండి ఖమ్మం వెళ్లే జాతీయ రహదారిపై పిల్లలమర్రి శివారులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం శనివారం సూర్యాపేట రూరల్ పోలీసులు గుర్తించారు.సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ నరసింహ సంబంధిత పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. మృతదేహానికి సంభందించి సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. మృతిదేహం సమాచారాన్ని తెలుసుకోవడానికి స్పెషల్ పోలీస్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సంఘట స్థలాన్ని క్లూస్ టీం సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పరిశీలించి ఆధారాలు సేకరించారు. మృతిదేహాన్ని ఇక్కడ ఎవరైనా పడేశారా అనే కోణంలో వ్యక్తి వివరాలు దర్యాప్తు చేస్తున్నామని త్వరలోనే వివరాలు గుర్తుస్తాం అని ఎస్పి అన్నారు. సూర్యాపేట డిఎస్పి, సూర్యాపేట రూరల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్స్ పనిచేస్తున్నాయని అన్నారు. మృతదేహాన్ని పరిశీలించగా వయస్సు సుమారు 55 సంవత్సరాలు ఉంటుంది తెల్లని గలచొక్కా బ్లూ జీన్స్ వేసుకుని ఉన్నట్లు ఈ విధమైన అనవాళ్లు ఉన్న వ్యక్తి కనిపించకుండా పోయి ఉన్నట్లయితే, ఈ వ్యక్తి సమాచారం తెలిసిఉన్నట్లయితే సూర్యాపేట రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఫోన్ నెంబర్ 8712686006 కు సంప్రదించాలని ఎస్పీతెలిపారు. ఎస్పీ వెంట సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు నాయక్, క్లూస్ టీమ్ సిబ్బంది ఉన్నారు.

# చతుర్ధ వార్షిక ఏకాదశి యజ్ఞం ప్రారంభం

**కట్టంగూర్, నవంబర్ 15, ప్రభాతవార్త,** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో సంకల్పించిన తృతీయ వార్షిక ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమంలో శనివారం ఉత్పన్న ఏకాదశి పర్వదినాన్ని పురస్క రించుకొని చతుర్ధ ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వ హించారు. ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ, శశిరేఖ దంపతుల ఆధ్వర్యంలో లక్ష్మీనారాయణ స్వామి ఉత్స వమూర్తులకు అభిషేకాలను నిర్వహించారు. అనంతరం యజ్ఞాన్ని నిర్వహించి తీర్థ ప్రసాద పంపిణీ చేశారు. ప్రతిపక్షం రోజులకు ఒకసారి వచ్చే ఏకాదశి హోమంలో పాల్గొ నేందుకు ఆసక్తిగల భక్తులు తమను సంప్రదించాలని పూజారి తెలిపారు. ఈ మహా యజ్ఞంలో రాపోలు వెంకటేశ్వర్లు దంపతులు, కొంపెల్లి లక్ష్మ య్య దంపతులు, సీనియర్ జర్నలిస్టు ఇల్లెందుల గోపీనాథ్, ఆలయ కమిటీ సభ్యులుకోమటి భాస్కర్, రెడ్డిపల్లి సైదులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా కోర్టు ప్రాంగణాలలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ

**జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ**

**నల్గొండ టౌన్ నవంబర్ 15, ప్రభాతవార్త:** రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలతో నల్గొండ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లాలోని అన్ని కోర్ట్ ప్రాంగణాలలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించబడింది. ఈ లోక్ అదాలత్ కొరకు జిల్లా వ్యాప్తంగా 12 లోక్ అదాలత్ బెంచిలను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ లోక్ అదాలత్ లో సివిల్ 31, క్రిమినల్2813, మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు45, చెక్ బౌన్స్ కేసులు06, సైబర్ క్రైమ్ కేసులు26, మొత్తం - 2921 (పెండింగ్ మరియు ప్రిలిటిగేషన్) కేసులు పరిష్కరించ బడినవి. ఇందులో ప్రమాద భీమా కేసులలో రూ. 2,95,35,000/ నష్టపరిహారం ఇప్పించారు. సైబర్ క్రైమ్ కేసులో రికవరీ డబ్బులు రూ. 2,17,915/ యిప్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఇంచార్జి జిల్లా జడ్జి మరియు చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జి.సంపూర్ణ ఆనంద్, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి శ్రీ పి.పురుషోత్తం రావు మరియు ఇతర న్యాయ మూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కట్ట అనంత రెడ్డి , మంద నగేష్, ఇతర న్యాయవాదులు, లా కాలేజీ విద్యార్థులు, కక్షి దారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



*నడిగూడెం, నవంబర్ 15, (ప్రభాతవార్త*

:తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టి పి టి ఎఫ్ నడిగూడెం మండలంలో!! వివిధ పాఠశాలలో సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రావర్తి రామ నరస!!య్య రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బిక్షం మాట్లాడుతూ గత పిఆర్సి గడువు ముగిసి రెండేళ్ల గడిచినప్పటికీ కొత్త కమిషన్ రిపోర్టును బహిర్గతపరిచి పిఆర్సి ప్రకటించకపోవడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిరక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. ఉపాధ్యాయులకు హక్కుగా రావలసిన వివిధ రకాల ఆర్థిక బిల్లులను ప్రభుత్వం సంవత్సరాలుగా తరబడి చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. పెండింగ్లో ఉన్న టీచర్ల ఆర్థిక బిల్లులను డి ఎ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడల్ స్కూలు , గురుకుల టీచర్లకు 010 పద్దుద్వారా జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి. మోలాన,!! మల్లబోయిన సత్యనారాయణ, ఉమామహేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపుర శిఖర ప్రతిష్టాపన



*మునగాల, నవంబర్ 15, (ప్రభాతవార్త :*

మండల పరిధిలోని బరాఖత్ గూడెం, గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో , రాజగోపురం పై కలశాల, ప్రతిష్ట ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. రాజగోపుర ప్రతిష్టాపన మహోత్సవాల్లో గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ పూజా కార్యక్రమాల్లో టీపీసీసీ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి జైపాల్ రెడ్డి కోదాడ వ్యవసాయ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరావు, చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు కందాల శ్రీనివాస్ చార్యులు ప్రశాంతచార్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత తెలంగాణ లక్ష్యం

*మునగాల, నవంబర్ 15, (ప్రభాతవార్త :*

బాల్య వివాహ రహిత తెలంగాణ లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కోఆర్డినేటర్ చైతన్య అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల నందు మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలిక చైతన్యం (బేటీ బచావో బేటీ పడావో) కార్యక్రమం లో భాగంగా బాల్యవివాహాల పై అవగహన ప్రతి పాఠశాలలో కల్పిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి, మన రాష్ట్రాన్ని బాల్య వివాహ రహిత రాష్ట్రంగా మార్చడం మనందరి బాధ్యత అన్నారు. బాల్య వివాహాలు ఒక సామాజిక రుగ్మత చిన్న వయసులోనే పెళ్లి చేయడం వల్ల బాలికలు వారి చిన్నతనాన్ని, చదువును కోల్పోతున్నారన్నారు.. శారీరకంగా, మానసికంగా ఎదుగుదల సరిగ్గా లేకపోవడంతో, తల్లులుగా మారినప్పుడు వారు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇది వారి భవిష్యత్తును, సమాజ పురోగతిని అడ్డుకుంటుందన్నారు. పోలీసులు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులుగా కలిసి ఎప్పటికప్పుడు బాల్య వివాహాలను అడ్డుకుంటున్నట్లు తెలిపారు. చుట్టుపక్కల ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లయితే వెంటనే చిల్డ్రన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కీ కాని 100 నెంబర్ కీ కానీ ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. అనంతరం బాల్యవివాహాల నిర్మాలపై పోస్టులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన



*నడిగూడెం, నవంబర్ 15, (ప్రభాతవార్త*

:మండల కేంద్రమైన నడిగూడెంలో శనివారము వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై ఎస్సై అజయ్ కుమార్ అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ నరసింహా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని వాహనాలు నడిపేటప్పుడు నియమ నిబంధనలు అమలు చేయాలన్నారు. అధిక లోడుతో వాహనాలను నడపవద్దని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని సమస్యలు కొని తెచ్చుకోవద్దని ఆయన అన్నారు. నిబంధనలు పాటించకపోతే కేసులు పెడతామన్నారు. అవసరమైతే వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



*చిలుకూరు, నవంబర్ 15, (ప్రభాతవా*

మండల కేంద్రంలోని సాయి గ్రామర్ స్కూల్ లో శనివారం సుపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా సాయి గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆంజనేయులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థినిలు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థినులకు పాఠాలు బోధించారు. పలువురు విద్యార్థులు కలెక్టర్ గా దీపక్, డి ఈ ఓ గా రెహమాన్, ఎమ్మెల్యేగా అశ్విత, ప్రధానోపాధ్యాయులుగా అమూల్య లు వివిధ వేషధారణలతో పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అనంత కృష్ణమ చార్యులు, ఉపాధ్యాయులు దీప్తి, నిర్మల, ఉమా లావణ్య, అరుణ, ఇందు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం.

*కోదాడ టౌన్ నవంబర్ 16 (ప్రభాతవార్త*

కోదాడ పట్టణంలోని అవుట్డోర్ సబ్ స్టేషన్ పరిధిలో అత్యవసర పనుల నిమిత్తం ఆదివారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పట్టణ విద్యుత్తు ఏఈ భానోతు నరసింహ నాయక్ తెలిపారు. సబ్స్టేషన్ పరిధిలోని నయా నగర్,పట్టణ ప్రధాన రహదారి, భవాని నగర్, మాత నగర్ లలో విద్యుత్ నిలిపివేసినట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.






## సిలబస్ సకాలంలో పూర్తి చేయాలి



*నడిగూడెం, నవంబర్ 15, (ప్రభాతవార్త :*

ఇంటర్మీడియట్ విద్యార్థులకు సిలబస్ సకాలంలో పూర్తి చేయాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి భాను నాయక్ అన్నారు. శనివారం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల, కరివిరాల మోడల్ స్కూల్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లెక్చరర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ నెలాఖరు నాటికి సిలబస్ పూర్తి చేసి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. సైన్స్ విద్యార్థులకు ప్రతిరోజు ప్రయోగాలు నిర్వహించాలని సిలబస్ పూర్తి చేసిన గ్రూపులకు సంబంధించిన అధ్యాపకులు విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో స్టడీ అవర్స్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు లెక్చరర్లంతా 90 రోజుల వార్షిక ప్రణాళికను అమలు చేయాలన్నారు. తరగతుల నిర్వహణను పరిశీలించారు. కళాశాలలో ప్రయోగాలన్నీ విద్యార్థులతో చేయించాలన్నారు. ప్రయోగాత్మక అనుభవము కలిగించాలని ప్రాక్టికల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. లెక్చరర్లు అంతా సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ నాయక్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, లెక్చరర్లు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలి



*చిలుకూరు, నవంబర్ 15, (ప్రభాతవా*

ప్రజానాట్యమండలి కోదాడ డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బి, రాంబాబు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ప్రజానాట్యమండలి మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజానాట్యమండలి 1943లో స్థాపించబడి నేటికీ 82 వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. ప్రజానాట్యమండలి దేశంలోనే అత్యధిక సంస్కృతిక బృందాలు, ప్రజా కళ సైన్యం కలిగిన సంస్థగా ప్రజానాట్యమండలి అందరికీ సూపర్ సీతమే అన్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1992 లో జరిగిన సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమంలో ప్రజానాట్యమండలి పురుడు పోసుకుని అంజన్న సారధ్యంలో సుమారుగా 500 మంది కళాకారులు చదువురాని నిరక్ష రాశులను అక్షరాలుగా తీర్చిదిద్దిన ఘనత ప్రజానాట్యమండలి కళాకారులకే దక్కుతుందన్నారు. ప్రజానాట్యమండలి తమ కళారూపాలతో చైతన్యం పరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యులు జంగాపల్లి సాయికుమార్, చిలుకూరు మండల కళాకారులు, గాయకులు శరత్ కోటయ్య, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 17 మంది చిన్నారులకు అస్వస్థత.. ఎంక్వైరీ కమిటీ వేసిన అదనపు కలెక్టర్..



*హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవార్త నవంబర్ 15*

నాగార్జునసాగర్ ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం ఇంజక్షన్ వికటించి 17మంది చిన్నారులు స్వస్థతకు గురయ్యారు. జ్వరం రావడంతో ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన చిన్నారులకు ఆసపత్ర సిబ్బంది డాక్టర్ల నిరక్ష య్లంతో ఇంజక్షన్ వికటించతీవ్రఅస్వస్థతకు గురయ్యారు. ఇంజక్షన్ తీసుకున్న అరగంట తర్వాత 17 మంది చిన్నారులకు తీవ్ర జ్వరం వాంతులు విరోచనాలు కావటంతో వారి తల్లిదండ్రులు హుటాహుటిన మళ్లీ ఆసుపత్రికి తీసుకురావడంతో వారిని ఐసియులో ఉంచి చికిత్స అందించారు. ఆసుపత్రిలో రాత్రి సమయంలో డాక్టర్లు, నర్సులు!!!కనిపించరని , స్వీపర్లు వార్డ్ బోయ్, కేర్ టేకర్లతో పేషెంట్లు వస్తే మీరు చూసుకోండి అని హుకుం!!!జారీ చేస్తారని చిన్నారుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. . అస్వస్థతకు గురైన చిన్నారులను శనివారం ఉదయం అదనపు కలెక్టర్!!!నారాయణ అమిత్ప రామర్శించారు. చిన్నారుల తల్లిదండ్రులతో కాసేపు మాట్లాడారు! !వివరాలను డీఎంహెచ్ఓ మాతృ నాయక్ డ్యూటీ డాక్టర్లను నర్సులను!!!అడిగి తెలుసుకున్నారు .విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఎంక్వయిరీ!!!కమిటీ వేసి వాళ్ళు ఇచ్చిన రిపోర్టుతో చర్యలు తీసుకుంటామని సమాధానం ఇచ్చారు.

అస్వస్థతకు గురైన చిన్నారులనుఎమ్మెల్యే జై వీర్ రెడ్డి పరామర్శించారు. ఈ ఘటనపై ఎంక్వయిరీ కమిషన్ వేయడం జరిగిందని ఇది మానవ తప్పిదం ద్వారా జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సూది మందు శాంపిల్ సేకరించి డ్రగ్ ఇన్స్పెక్టర్ కు పంపడం జరిగిందని పూర్తి వివరాలు వచ్చిన తర్వాత తీసుకోవలసిన చర్యలపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి 12వ వార్షికోత్సవము



*నిడమనూరు ప్రభాతవార్త నవంబర్15*

నిడమనూరు మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం శతాభిషేకం అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించినారు. అయ్యప్ప స్వామి12 వార్షికోత్సవం ఈ సందర్భంగా ఈ గురు స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించినారు మాల ధరించిన అయ్యప్ప స్వాములు అత్యధిక సంఖ్యలో పాల్గొని, ఆటపాటలతో తమ గీతాలను ఆలపించారు. అనంతరం మహా అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. గ్రామ పెద్దలు భక్తులు అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొని మా అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు మహానదాత వితరణకు ఈశ్వరయ్య దంపతులు అల్లుడు నీల వెంకటేష్ దంపతులు మహా అన్నదానం సహకరించారు శ్రీ అయ్యప్ప స్వామిని సాయంత్రం ఘనంగా ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులుమలినేని రమణాచార్యులు, జాజం. పీరయ్య స్వామి, పేలపూడి శ్రీను స్వామి, మన్యం శంకర్ స్వామి, మోరా శంకర్ స్వామి, కోమటి మధుస్వామి, కోమటి వెంకన్న స్వామి,కేశ బోయిన జానయ్య స్వామి, అన్నబోయిన శ్రీకాంత్ స్వామి, ఉన్నం,ఈశ్వర్ స్వామి, ఉన్నం ఉష స్వామీ, వీరపల్లి మారేశం స్వామి,జూపల్లి నాగరాజు, చంద్రశేఖర్ స్వామి, పవన్ కుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తాం



*హాలియా, ప్రభాత వార్త, నవంబర్ 15:*

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తాంమని తి.రీ ఫౌండేషన్ చైర్మన్ , హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ అన్నారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుముల మండల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలలో తి.రీ ఫౌండేషన్, విధ్యేధన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా బంధు కార్యక్రమంలో భాగంగా అచెరాన్ సాఫ్ట్వేర్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సహకారంతో శనివారం విద్యార్థులకి డిజిటల్ క్లాసెస్ ఉపయోగార్థం 15 కంప్యూటర్ మానిటర్స్ పంపిణీ చేశారు. సందర్భంగా తి.రీ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్ట్ న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ మాట్లాడుతూ నేడు ప్రతి రంగం కంప్యూటర్ తో ముడిపడి ఉందని విద్యార్థుల కంప్యూటర్ స్కిల్స్ పెంపోందించికొని, కష్టపడి చదివి ఉన్నత స్థానాలకి చేరుకోవాలని కోరారు. విధ్యేధన్ ఫౌండేషన్ సెక్రటరీ బుర్ల హరిత మాట్లాడుతూ బాలికలకి సాఫ్ట్వేర్ రంగం లో అవకాశలు మెండుగా ఉన్నాయని గోల్ ఒరియాంటెడ్ గా చదవితే భవిష్యత్ లో సాఫ్ట్వేర్ రంగం లో ఉద్యోగాలు సాధించోచ్చు అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కుకడాల హైమావతి, పాఠశాల ఉపాధ్యాయుల, విధ్యేధన్ ఫౌండేషన్ మెంబర్స్ ఆశీష్, వాగ్దేవి, తనిష్కా, తి.రీ ఫౌండేషన్ మెంబర్స్ మన్నెం కోటి, రావుల రాము యాదవ్, శేఖర్ గౌడ్, గంగుల అంజి యాదవ్, బొమ్మిశెట్టి రామ లింగయ్య, పులి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పండించిన రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలి

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 15:*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కిసాన్ కపాస్ యాప్ నందు అనుముల మండలంలోని ప్రత్తి పండించిన రైతులు తప్పనిసరిగా మిల్లుకు పోకముందు స్లాట్ బుక్ చేసుకోవాలని డివిజన్ తిదీతి లీ.సరిత, మండల వ్యవసాయ అధికారి వెంకన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రోజు కూడా గ్రామాలలో వ్యవసాయ శాఖ ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతున్నదని కాబట్టి ఇంకా కూడా స్లాట్ బుక్ చేసుకొని రైతులు గ్రామాల్లో తినివీ ల ద్వారా వారి యొక్క ఆధార్ నెంబరు తో స్లాట్ బుక్ చేసుకొని పత్తిని ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకోవాలని తెలియజేశారు.

## యాదవ సంఘం గౌరవ అధ్యక్షులనికి ఘన సన్మానం



*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 15:*

నూతనంగా నల్లగొండ జిల్లా యాదవ సంఘం గౌరవ అధ్యక్షులుగా నియమితులైన రావుల చిన్న బిక్షం యాదవ్ని హాలియా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో హాలియా పట్టణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, రావుల రాంబాబు యాదవ్, పిల్లి ఆంజనేయులు యాదవ్, చిలకల కాశీ యాదవ్, బూడిద గోవింద్ యాదవ్, పంగా లక్ష్మణ్ యాదవ్, కుంటి గొర్ల శ్రీనివాస్ యాదవ్, పిల్లి వెంకట యాదవ్, గంధం రామయ్య యాదవ్, తొడందల రాజశేఖర్ యాదవ్,సంద్ర కొండలు యాదవ్, కట్టబోయిన మల్లేష్ యాదవ్, రావుల వెంకటేశ్వర్లు, ఎల్లాల బాలకృష్ణ యాదవ్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ వార్త

## దళారుల చేతిలో రైతులు మోసపోవద్దు

*పెద్దవూర, నవంబరు15 ప్రభాతవార్త*

పత్తి రైతులు దళారుల చేత మోసపోకుండా సీసీఐ కేంద్రంలో పత్తి విక్రయాల కోసం ప్రభుత్వం కపాస్ కిసాన్ యాప్ అమలు చేసిందని దానిని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ అన్నారు. శనివారం పత్తి పంట సాగు చేసిన రైతులు తమ ప్రత్తి పంటను పత్తి కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలంటే కపాస్ కిసాన్ యాప్లో ముందుగా స్లాట్ బుక్.. చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఏ మిల్లుకు ప్రత్తి పంటను తీసుకెళ్దాం అనుకుంటున్నారో ముందస్తుగా స్లాట్ బుక్ చేసుకుని తీసుకెళ్లాలి. ఒక వేళ స్లాట్ బుక్ చేసుకున్న సమయానికి వెళ్లలేకపోతే స్లాట్ రద్దు కూడా చేసుకోవచ్చని తెలిపారు. ఒక వేళ ఏఈవో దగ్గర పంటల నమోదు అయి కూడా స్లాట్ బుక్ కాకపోతే రైతుల మొబైల్ నంబర్ ని మీ ఏఈవో దగ్గర అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. 1511 2025,16112025 తేదీలలో పెద్దవూర రైతు వేదికలలో ఏ ఈ ఓలు అందుబాటులో ఉండి ప్రత్తి పంటను అమ్ముకోవడానికి స్లాట్ బుక్ చేస్తారు. పెద్దవూర మండలం లోని ప్రత్తి రైతులు ఈ రెండు రోజులు రైతు వేదిక ల దగ్గరికి వచ్చి స్లాట్ బుక్ చేసుకోవాలని తెలిపారు.

## ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండాలి.



*త్రిపురారం, నవంబర్ 15. ప్రభాతవార్త:*

వివిధ రంగాల్లో స్థిరపడిన ఆర్యవైశ్యులు సామాజికవరంగా తమ హక్కుల కోరకు ఐక్య పోరాటం చేయాలని మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు అన్నారు. శనివారం స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతన ఆర్యవైశ్య భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ సలహాదారు మంచి కంటి సుధాకర్, అధ్యక్షులు పోలిశెట్టి రామకోటయ్యలు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘ సభ్యుల దాతల సహకారంతో నూతన భవన నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తేలుకుట్ల నరేష్, సాయి, యాదగిరి, వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, అశోక్, కోటేశ్వరరావు, నరేందర్, గుండా శ్రీను, రామస్వామి తదితరులున్నారు.

## ఘనంగా స్వపరపరిపాల దినోత్సవం



*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 15:*

హాలియా మున్సిపాలిటీలోని శ్రీ శ్లోక స్కూల్ లో శనివారం స్వ పరిపాలనపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగావిద్యార్థులు ఎమ్మెల్యేగా. శాన్విక, కలెక్టర్గా శి. శ్రీజ, జాయింట్ కలెక్టర్గా. శి. లాస్య, దీనివీ గా ళి. అశ్విత్, లీనివీ గా ళి. అక్షి త్, ప్రధానోపాధ్యాయులుగా జు. గ్రేసీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహరించారు. విద్యార్థులు ఈ ఒక్కరోజు వారు చేసినటువంటి పాలనను వారు నిజజీవితంలో ఇట్లాంటి గొప్ప స్థాయిలో ఉండాలని వారి యొక్క అనుభూతిని ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో తమకలను నిజం చేసుకోవాలని ఈ కార్యక్రమంలో శ్రీ శ్లోకా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ కూకుడల ఆంజనేయులు గారు ప్రత్యేకంగా తెలియచేసి వారు గొప్ప స్థాయిలో ఉండాలని దేశ భవిష్యత్తులో వారి యొక్క పాత్రను పోషించాలని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో శ్రీ శ్లోక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ కుకుడాల ఆంజనేయులు, పాఠశాల డైరెక్టర్లు గుజ్జరి నవీన్ కుమార్, కుకడాల నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మధు మేహ దినోత్సవం

*ఏన్కూరు,నవంబర్ 15, ప్రభాత వార్త :*

మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జా తీయ మధుమేహ నివారణ దినోత్సవం వేడుకలను కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించారు. మధుమేహం గురించి హెల్త్ ఎడ్యుకేషన్ లో భాగంగా మధుమేహం లైవ్ ప్రోగ్రాం టీవీలో ప్రసా రం చేసి చూపించి ఆరోగ్య నియమాలు డైట్ చార్ట్ క్షుణ్ణం గా ప్రజలకు వివరించారు.టీవీ ప్రోగ్రామ్ ద్వారా డిఎం హెచ్ ఓ రామారావు.. అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ సీతారాములు డాక్టర్ గణేష్,నెఫ్రాలజిస్ట్ డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ భూక్యా రాములు వైద్య సి బ్బంది,హెల్త్ అసిస్టెంట్లు,ఆశా వర్కర్లు,మండల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటాం: కలెక్టర్ ఇలా త్రిపాఠి

కొండమల్లేపల్లి, 15 నవంబర్, (ప్రభాతవార్త):

గత నెల కురిసిన భారీ వర్షాల కారణంగా పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (చెరువు) కింద దెబ్బతిన్న పనులన్నింటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఆమె ఇంజనీరింగ్, రెవిన్యూ అధికారులతో కలిసి కొండమల్లేపల్లి మండలం, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పాత చెరువు) ను పరిశీలించారు. ఒకటవ వీయర్ నుండి 5 వ వీయర్ వరకు కాలినడకన పర్యటిస్తూ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద వర్షాలకు తెగిపోయిన కాలువలు ,దెబ్బ తిన్న ,రహదారి, బాట, కట్ట పరిస్థితిని పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండటం తో పెద్దల రిజర్వాయర్ నిండి పొంగి ప్రవహించి ప్రమాద స్థాయికి చేరుకోగా, దానికి అనుకొని ఉన్న రెండు తండాలు హీర్యా తండా, సింగ్యా తండా ప్రజలను ముందు జాగ్రత్తగా ఖాళీ చేయించిన విషయం తెలిసిందే. పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద దెబ్బ తిన్న పనుల పునరుద్ధరణకు జిల్లా యంత్రాంగం ఎఫ్ డి ఆర్ కింద ప్రతిపాదనలు పంపించడం జరిగింది.అయితే భారీ వర్షానికి తెగిపోయిన, దెబ్బ తిన్న కాలువలు,కట్టతో పాటు,కట్టమీద నుండి హీర్యా తండా, సింగ్యా తండా,అలాగే మరో రెండు తాండాలైన గుడి తండా, కారోబార్ తాండలు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్





స్థిరీకరణ,సామర్థం , ఎత్తు పెంచితే మునకకు గురయ్యే విస్తీర్ణం,గ్రామాలు, తదితర వివరాలను అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పెండ్లిపాకల రిజర్వాయర్ కింద దెబ్బతిన్న కాలువలు, కట్ట,రహదారి పనులన్నింటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే పెండ్లి పాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా ప్రస్తుత పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(పాత) నీటి నిలువ సామర్థం 251.5 ఎఫ్ఆర్ఎల్ ఉండగా,హీర్య తండా, గుడి తండా, పత్యా తండాలు పూర్తి రిజర్వాయర్ సామర్థ్యానికి బయట ఉన్నప్పటికీ ప్రస్తుత కట్ట సామర్థ్యాన్ని పెంచి నీటి నిలువ సామర్థం పెంచితే ఇవన్నీ మునకకు గురయ్యే అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం పెండ్లిపాకల రిజర్వాయర్( చెరువు)సామర్థం 0.54 టీఎంసీల మేర ఉండగా, దీనిని 2.2 టీఎంసీలకు పెంచినట్లయితే ఈ నాలుగు తండాలు మునకకు గురయ్యే అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎత్తు పెంచి నీటి నిలువ సామర్థం పెంచేందుకుగాను, 1204 కోట్ల రూపాయలకు పరిపాలన అనుమతులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 2771 ఎకరాలు భూసేకరణ అవసరం కాగా, ఇప్పటివరకు 1917 ఎకరాలు పూర్తి చేయడం జరిగింది. 854 ఎకరాలకు అవార్డు పాస్ అయినప్పటికీ చెల్లింపులు చేయవలసి ఉంది. ఈ రిజర్వాయర్ పూర్తయితే గ్రావిటీ ద్వారా నల్గొండ జిల్లాలోని ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అవకాశం కలుగుతుంది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెం రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, ఇరిగేషన్ ఎస్ ఈ భద్రు, ఎగ్రికల్చర్ ఇంజనీర్ నెహ్రూ, నాయక్ ,డి ఈ రాములు, ఏఈఈ భాస్కర్ రావు, శ్రవణ్, సతీష్, తదితరులు ఉన్నారు.

## మునుగోడు వార్త

## మృతుని కుటుంబానికి చేయూత



.చందూరు రూరల్,15 నవంబర్, (ప్రభాతవార్త :

చందూరు మండలం లో గల చామలపల్లి గ్రామంలో కలకొండ యాలాద్రి , యాదమ్మ,భార్య భర్తలు ఇద్దరు ఒకేసారి అనారోగ్యానికి గురయ్యారు. కుటుంబ సభ్యులు వారి వైద్యం ఖర్చులకోసం ఉన్న భూమి తోపాటు జీవనోపాధి కోసం కొన్న మేకలు కూడ అమ్మి , లక్షలతో కూడిన వైద్యం చేయించి నప్పటికీ కలకొండ యాలాద్రి అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న ఈ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్, డైరెక్టర్ అశోక్ చలించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటల్ బియ్యం తక్షణ సహాయంగా కుటుంబ సభ్యులకు అందచేశారు. ఇంక ముందు ఈ.ఎల్.వి ఫౌండేషన్ వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఆరోగ్యం, విద్య, ఉద్యోగ ఉపాధి ఫౌండేషన్ లక్ష్యం అని, పేద ప్రజలకు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నారపాక అంజి, ఆకుల రాములు, గుండెల శ్రవణ్, కలకొండ రాములు, సైదులు, భిక్షం జిల్లా పెద్దలు, మంగళంపల్లి శేఖర్, గుండెల యేసు, భాస్కర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ



కొండమల్లేపల్లి 15 నవంబర్, (ప్రభాతవార్త):

కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్తబావి గ్రామ ప్రాథమిక పాఠశాలలో కే ఎం పి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు బ్యాగులు, కంపాక్స్ బాక్సులు, పెన్సిల్ బాక్స్ లు, పెన్నులు పంపిణీ చేశారు. కొండమల్లేపల్లి పట్టణం హైదరాబాదు రోడ్డులో గల ఎస్ వి మొబైల్స్ మరియు ఎలక్ట్రానిక్స్ యజమాని కూన భానుచందర్, ఏరుకొండ రాము. హోటల్ 7, జితేందర్ యాదవ్, నల్గొండ రోడ్డులోని ఎస్ వి మార్బుల్స్ యజమాని పి సైదులుల ఆర్థిక సహకారంతో పంపిణీ చేయడం జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు మంచి నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. బాలల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా కొత్తబావి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కొంతమేర సహాయ సహకారాలు అందించామన్నారు.నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని అన్నారు. ప్రతి ఒక్కరు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మా వంతుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, పాటలు, నృత్యం, సామాజిక సేవా కార్యక్రమా లలో పాలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ.రాము, విప్పలపల్లి జితేందర్ యాదవ్, కూన భానుచందర్,దండు రవికుమార్,పి సైదులు, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, లక్ష్మీ మహారాజ్, పిల్లి కృష్ణ,మావిళ్ళ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో డైనింగ్ హాల్ ఏర్పాటు

తుర్కపల్లి, నవంబర్ 15 (ప్రభాతవా

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు క్రింద కూర్చొని భోజనం చేయకుండా డైనింగ్ హాలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ బీనారావు లావణ్య కనకయ్య, ప్రధానోపాధ్యాయుడు యాకూబ్ అలీ, ఉపాధ్యాయులు సంధ్యారాణి, జవాన్, నరసింహ, విద్యార్థులు పాల్గొన్నారు

## డాన్ బోస్కో కళాశాలలో బాలల దినోత్సవ డ్రాయింగ్ కాంపిటీషన్

చండూరు, 15నవంబర్,(ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలో గల డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవం సందర్బంగా శనివారం విద్యార్థులకు గ్లోబల్ వార్మింగ్ (భూతాపం) అంశంపై డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ విల్సన్ మాట్లాడుతూ భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు జ్ఞాపకార్థం నిర్వహించుకునే బాలలదినోత్సవం , నేటి బాలలే రేపటి ఉత్తమ పౌరులు అని గుర్తుచేస్తుందని అన్నారు .రేపటి మన భవిష్యత్తుకు పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని, భూతాపం పెరిగిపోతుందని, దాని వలన భవిష్యత్ కాలుష్యం అవుతుందని దాని నుండి మనమందరం రక్షణ పొందాలనే సంకల్పం విద్యార్థి దశలోనే మనలో ఏర్పడాలని వాటిపై అవగాహన కోసం ఇలాంటివి ఉపయోగపడుతాయని , విద్యార్థులు అందరు విధిగా మొక్కలు విరివిగా నాటి గ్లోబల్ వార్మింగ్ తగ్గించాలని ఉన్నారు.ఈ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ.

యాదగిరిగుట్ట, నవంబర్ 15,(ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని లబ్దిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అంద చేసారు. అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కార్యాలయంలో 113 ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, 216 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చీర శ్రీశైలం, గుండ్లపల్లి భరత్, బందారపు బిక్షపతి,ఎరుకల హేమేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం.

చండూర్ రూరల్,15 నవంబర్, (ప్రభాతవార్త :

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారం తో చామలపల్లి గ్రామానికి చెందిన మేక పాపిరెడ్డికి మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ 22 వేల రూపాయల విలువ గల చెక్కును శనివారం చామలపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యం లో అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు రాచమల్ల మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేద ప్రజల పాలిట వరం అని, ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ప్రతి ఒక్క పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇట్టి చెక్కు మంజూరు కు సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోరిమి ఓంకారం కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాటం రవి గౌడ్ , ప్రధాన కార్యదర్శి గుండేల ప్రతాప, యువ నేత అలిశెట్టి కొండలు , యాల్లంద రవీందర్ రెడ్డి, మేక రాజవర్ధన్ రెడ్డి,





# చట్టాలపై అవగాహనతోనే నేరాల నియంత్రణ

నకిరేకల్ సీనియర్ సివిల్ జడ్జి సూర్యవర్ మంజుల





**కట్టంగూర్, నవంబర్ 15, ప్రభాతవార్త** పాఠశాలలు, కళాశాలల స్థాయిల్లో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో సమాజం లో నేరాల ను నియంత్రించ వచ్చునని నకిరేకల్ సీనియర్ సివిల్ జడ్జి సూర్యవర్ మంజుల అన్నారు. శనివారం మండల పరిధిలోని ముత్యాలమ్మ గూడెం ఆవాసం చిన్నపురి గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నేరాలు జరిగేందుకు ప్రజలకు చట్టాలు, శిక్షలు, న్యాయ వ్యవస్థపై అవగాహన లేకపోవడమే ప్రధాన కారణమన్నారు. క్షణికావేశంలో చేసిన నేరాల వల్ల అనేకమంది జీవితాలు జైలుపాలై వారి కుటుంబాలు ఇబ్బందుల పాలవుతున్నాయన్నారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కలిగిస్తే నేర రహిత సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చునన్న ఉద్దేశంతో న్యాయ సేవా సంస్థ ద్వారా విరివిగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని అందువల్ల వారికి చట్టాలపై అవగాహన కల్పిస్తే మంచి సమాజ ఏర్పాటుకు దోహదపడుతుందన్నారు. విద్యార్థులు చదువులతోపాటు చట్టం న్యాయవ్యవస్థపై ఆసక్తి కలిగి ఉండాలన్నారు. న్యాయ శాస్త్రం అభ్యసిస్తే సమాజంలోని అన్నిరంగాలపై అవగాహన వస్తుందన్నారు. విద్యార్థులు చట్టాలపై తాము అవగాహన పెంచుకోవడంతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా తెలియజెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్, సీనియర్ న్యాయవాదులు బి.ప్రకాష్ రావు, డి.సోమయ్య, వంగూరు వెంకన్న, పాఠశాల ప్రిన్సిపాల్ పనసం మాధవి, ఏఎస్ఐ నాయని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గీతన్నల రణభేరి పోస్టర్ ఆవిష్కరణ

కట్టంగూర్, నవంబర్ 15, ప్రభాతవార్త,



కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా నవంబర్ 28వ తేదీన సూర్యాపేటలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దీనికి రాష్ట్ర నలుమూలల నుండి గీత కార్మికులు వేలాదిగా తరలిరావాలని కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు దండంపల్లి నరసింహ, పరడ సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడు బద్దం రాములు పిలుపునిచ్చారు. ఈరోజు పరడ గ్రామంలో గీత కార్మికులతో కలిసి మహాసభల పోస్టర్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ సభ అనంతరం 29,30 తేదీలలో జరిగే ప్రతినిధుల మహాసభలో రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామ న్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలని, నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొలిపాక మాదయ్య, కమిటీ సభ్యులు బద్దం బిక్షం, దండెంపల్లి వెంకన్న, బూడిగె సత్తయ్య, దండెపల్లి సైదులు, దండెంపల్లి శ్రీను, దండెపల్లి రమేష్, కొండ చంద్రయ్య, దండెంపల్లి యాదయ్య, బద్దం లాలయ్య పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**చిట్యాల రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యానికి గురై వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందారు. వైద్య ఖర్చులకు సంబంధించిన బిల్లులతో బాధితులు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ప్రభుత్వం పాకాల లింగస్వామికి రూ. 28వేలు, బోయ వెంకన్నకు రూ. 19,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేసింది. ఈ మంజూరైన చెక్కులను శనివారం చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి పార్టీ నాయకులతో కలిసి శనివారం లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. ఆపద సమయంలో అప్పులు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ ఆసరాగా ఉంటుందన్నారు. ఈపథకానికి అర్హులైన ప్రతిఒక్కరు సీఎంఆర్ఎఫ్ ను



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, మాజీ ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్య గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జి పట్ల జనార్ధన్, నాయకులు జనపాల శ్రీను, సాగర్ల భిక్షం, కురుపటి లింగయ్య, పాకాల దినేష్, గుత్తా రవీందర్ రెడ్డి, అయితరాజు నర్సింహ, గంగాపురం వెంకన్న, మర్రి సత్తయ్య, బోయ లక్ష్మయ్య, మర్రి శంకర్, పాకాల బాలరాజు, కొత్త పెంటయ్య, కురుపటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిర్సా ముండా నేటి యువత మార్గదర్శకం

**చిట్యాల, నవంబర్ 15, ప్రభాతవార్త** బ్రిటిష్ ధమనానికి మతమార్పిడులకు మాయకు ఎదిరించి నిలిచిన ఆదివాసి మేధావి భగవాన్ బిర్సా ముండా నేటి యువతకు ఆదర్శమని ఏబీవీపీ నాయకులు అన్నారు. బిర్సా ముండా 150 వ జయంతిని పురస్కరించుకుని ఏబీవీపీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనజాతి గౌరవ దివస్ చేపట్టిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో అగ్ని జ్వాలగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంగం పట్టణ కార్యదర్శి కొంపల్లి సూర్య, ఉపాధ్యక్షుడు వంగూరి గణేష్, యశ్వంత్, ఫణీంద్ర, కావ్య, మాఫీ, నవ్య తదితరులున్నారు.



# బీహార్లో గెలుపు పై బిజెపి నాయకుల సంబరాలు



**చిట్యాల, నవంబర్ 15, ప్రభాతవార్త** బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి విజయం సాధించడం పట్ల చిట్యాల పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు సంబురాలు నిర్వహించారు. స్వీట్ అండ్ పంపిణీ చేశారు. రాబోయే పళ్ళు రాష్ట్రాల ఎన్నికలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధి ఎన్నో పార్టీ అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, చికిలం మెట్ల అశోక్, కన్నెబోయిన మురళి, కంచర్ల శంకర్ రెడ్డి, దామరోజు నాగరాజు, పాలకూరి వెంకన్న, సతీశ్ తదితరులు ఉన్నారు.




# వీరయ్య మృతదేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

మృతుడి కుటుంబానికి రూ. 5వేలు నగదు అందజేసిన అంతటి పారిజాత నర్సింహా గౌడ్



**చిట్యాల రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన గుంటోజు వీరయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహా గౌడ్ పార్టీ నాయకులతో కలిసి శనివారం ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి వీరయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యు లను ఓదార్చి, మనోధైర్యాన్నిచ్చారు. వీరయ్య మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం మృతుడి కుటుంబానికి ఆమె రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ దేశ బోయిన మల్లమ్మ పాపయ్య, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, నాయకులు టేకుల అంజిరెడ్డి, అంతటి రాజు,కాటం సత్తయ్య, దేశబోయిన మల్లేష్, అంశల శ్రవణ్ కుమార్, గోలి మహేష్, గోలి నరేష్, ముడుపు యాదిరెడ్డి, దొండ యాదయ్య, చెరుకు నరేష్, మంకాల శ్రీను,చికిలంమెట్ల రాజశేఖర్, బైకానీ స్వామి ఉన్నారు.

# అర్హులైన వారందరికీ 20 వేలు అందించాలి

**చిట్యాల, నవంబర్ 15, ప్రభాతవార్త** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం బాధిత కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం రూ 20,000 ప్రయోజనం అందించే పథకానికి దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ వెంటనే 20వేల రూపాయలు మంజూరు అయ్యేటట్టుగా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమ నేత చికిలం మెట్ల అశోక్ ఒక ప్రకటనలో కోరారు.

# వీరయ్య మృతి సీపీఎం పార్టీకి తీరని లోటు



**చిట్యాల రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు గుంటోజు వీరయ్య అనారోగ్యంతో మృతిచెందగా శనివారం ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు పార్టీ నాయకులతో కలిసి ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి వీరయ్య మృతదేహంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరయ్య మృతి సీపీఎం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్ కూరెళ్ళ నర్సింహా చారి, మండల నాయకులు నెల్లికంటి నర్సింహా, అరూరి శ్రీను, బొంతల ఉపేందర్ రెడ్డి, శంభయ్య, నాతి వెంకట్రామయ్య, దేశబోయిన లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల సాధన కోసము ప్రభుత్వంపై పోరాడుదాం

జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు నాగిళ్ల మురళికార్యదర్శి జె .శేఖర్ రెడ్డి



**నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 15.** తెలంగాణ ఎన్జీవోస్ నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశము శుక్రవారం నాడు స్థానిక టీఎన్జీవో భవనం, నల్గొండ నందు జిల్లా అధ్యక్షులు మరియు జేఏసీ చైర్మన్ నాగిళ్ల మురళి కార్యదర్శి జె. శేఖర్ రెడ్డి నాయకత్వంలో , ఈ సమావేశంలో జరిగింది .ఇట్టి సమావేశంలో జిల్లా అధ్యక్షులు నాగిళ్ల మురళి మాట్లాడుతూ టీఎన్జీవోస్ సభ్యత్వము వివిధ డిపార్ట్మెంట్ల ఉద్యోగస్తులందరూ స్వచ్ఛం దంగా సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నారని మరియు ఇట్టి సభ్యత్వము అత్యంత కీలకమని తెలియజేశారు. టీఎన్జీవో సంఘము గత 80 ఏళ్ల చరిత్ర కలిగిన సంఘము ప్రతినిత్యము ఉద్యోగుల సమస్యలపై పోరాడి ప్రభుత్వము నుండి చట్టబద్ధంగా ఉద్యోగులకు రావలసిన పెండింగ్ సమస్యలు సాధించడంలో ముందంజ ఉంటుం దని తెలియజేశారు. ముఖ్యంగా 2023 నుండి ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన పి.ఆర్.సి వెంటనే అమలు చేయాలని మరియు పెండింగు బిల్లులను మా సొంత డబ్బులైన జి.పి.ఎఫ్ అమౌంట్ కూడా విడుదల చేయడంలో సరెండర్ లీవ్ మెడికల్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానిక కోరినారు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలపై పరిష్కారం కోసం గా 22 నెలలుగా ఎదురుచూస్తున్నామని చెప్పారు. అనేకసార్లు ముఖ్యమంత్రి కి మంత్రివర్గ ఉప సంఘానికి అధికార కమిటీతో మా కేంద్ర కమిటీ చర్చలు జరిపామని అన్నారు. వారు స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ ఉద్యోగుల సమస్యలు ఇంకా పెండింగ్ లోనే ఉండటము శోచనీయమని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారము పెండింగులు బిల్లులను నెలకు 700 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కార్డులను వెంటనే మంజూరు చేస్తామని చెప్పినప్పటికీ 22 నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు దాని ఊసు లేదని తెలియజేశారు. ఈ సందర్భముగా జిల్లా కార్యదర్శి జే శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని పెండింగ్ సమస్యల్ని పరిష్కరించాలన్నారు ముఖ్యముగా సీపీఎస్ రద్దుకు కార్యాచరణ మొదలు పెట్టాలన్నారు కొత్త జిల్లాలకు అనుగుణముగా క్యాడర్ స్ట్రెంత్ పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సమావేశంలో టీఎన్జీవోస్ అధ్యక్షులు నాగేళ్ల మురళి కార్యదర్శి జె శేఖర్ రెడ్డి సెంట్రల్ ఫోరం బాధ్యులు రాష్ట్ర కార్యదర్శి నరసింహ చారి విజయకృష్ణ ఈసీ మెంబర్ అసోసియేషన్ అధ్యక్షులు డిఐ రాజు 11 యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు వివిధ డిపార్ట్మెంట్ల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు నల్లగొండ అర్బన్ ఏ.లక్ష్మయ్య, వెంకట్ రెడ్డి, మిర్యాలగూడ అర్బన్ గంగపుత్ర సైదులు, మధుసూదనాచారి, దేవరకొండ బి.రణదీవే, మధు, నల్లగొండ సిహెచ్.రాజశేఖర్, ప్రవీణ్, మిర్యాలగూడ డి.నారాయణ స్వామి, ఎండి. నుశ్రాతలి, నకిరేకల్ ఏ.సురేష్ కుమార్, కే.యాదగిరి, చండూర్ జి.లింగయ్య, కే.నిఖిల్ కుమార్, నిడమనూరు పి.రవీందర్ రెడ్డి, వి.రాజేష్, నాగార్జునసాగర్ రాములు, బి దశరథ, నాంపల్లి గోనవేణు, ఎం జితేందర్, కొండమల్లేపల్లి కత్తుల మనోజ్ ప్రదీప్. డి ప్రవీణ్. జిల్లా కార్యవర్గ ఉపాధ్యక్షులు కే.దశరథ, ఎస్.రమ్య సుధా, ఎం.శ్రీనివాసరావు, పి.ఆంజనేయులు, ఎస్ కే. వహీద్, కే.గోవర్ధన్ రెడ్డి, ఏ.ప్రవీణ్ కుమార్, బి.జయపాల్, పి.నారాయణ రావు, జాయింట్ సెక్రెటరీలు డి.సైదులు నాయక్, ఎండి అన్వర్ పాషా, కే.సునీత, అబ్దుల్ ఖలీల్, పి.వెంకటయ్య, సిహెచ్.శ్రీనివాస్, బి.రణదీవే, ఎస్.పెద్దయ్య, వి. రేబాక, ఎండి జహంగీర్, ఎస్.రామచంద్రయ్య, బి.కిరణ్ కుమార్, కే.బాలకృష్ణ, ఎండి.అజీ ముద్దీన్, వి.భాస్కర్, ఏ.రామకృష్ణారెడ్డి, డి.లక్ష్మమ్మ, రమాదేవి, కే.ప్రశాంత్ రెడ్డి ఎండి.షఫీ, ఆర్.బిక్షం, జై. అనురాధ ఏ,రాజశేఖర్ రెడ్డి, సబేరా సుల్తానా ఎస్.వెంకట్ రెడ్డి, ఆర్. నరసయ్య. నజీర్ అలీ. ఆర్.సోమేశ్వరి పి.కమల కే.వరలక్ష్మి, పి.సంధ్య, బి.రజిత, రవి నాయక్ మరియు వివిధ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# 20న చేనేత కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా జయప్రదం చేయండి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ పిలుపు




**నల్గొండ రూరల్ నవంబర్ 15, ప్రభాతవార్త:** చేనేత కార్మికులకు తక్షణమే రుణమాఫీ చేయాలని, ఎలాంటి షరతులు లేకుండా చేనేత భరోసా పథకం అమలు చేయాలని, కోరుతూ నవంబర్ 20న హైదరాబాద్ రాష్ట్ర చేనేత కమిషనర్ కార్యాలయం ముందు జరుగు ధర్నా జయప్రదం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ పిలుపునిచ్చారు. శనివారం నల్గొండ మండలం నర్సింగ్ బట్ల గ్రామపంచాయతీ పరిధిలోని చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జేల్లా నర్సింహా ను మరియు సభ్యుల ను కలిసి కరపత్రాలు పంపిణీ చేస్తూ ధర్నా జయప్రదానికై ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడిచిన నేటికీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల సహకార సంఘాల వద్ద పేరుకుపోయిన వస్త్ర నిలువలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించి టెస్కోకు పాలకవర్గం ఏర్పాటు చేయాలని, మరణించిన చేనేత కార్మికులకు నేతన్న భీమా నెలల కొద్ది సాత్సారం చేయకుండా తక్షణమే అందజేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు 5 లక్షల వరకు ఆరోగ్య బీమా సదుపాయం కల్పించాలని, అర్హులైన చేనేత కార్మికులకు వేస్తున్న జియో టాక్ నిరంతర ప్రక్రియ గా కొనసాగిస్తూ అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గతంలో రేషన్ షాపుల ద్వారా జనతా వస్త్రాలు అందించినట్టుగా చేనేత వస్త్రాలైన చీర, దోతి, లుంగీలు అందించాలని, చేనేత కార్మికులకు పెట్టుబడి సాయం కింద రాయితీతో జీరో వడ్డీతో కొత్త రుణాలు 5 లక్షల వరకు ఇవ్వాలని కోరుతూ హైదరాబాద్ నాంపల్లి చేనేత కమీషనర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . నర్సింగ్ బట్ల చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జేల్లా నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు వరం కీర్తి సత్తయ్య, ఒలంకీర్తి కుమార్, చెరుపల్లి బిక్షమయ్య, నరసింహ, రాపోలు విజయ, కర్నాటి కర్నాటి తదితరులు పాల్గొన్నారు

# చందనపల్లి పజ్జుర్ జంక్షన్ వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు.

**నల్గొండ రూరల్ నవంబర్ 15, ప్రభాతవార్త:** నల్గొండ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆర్టీసీ అసిస్టెంట్ రీజినల్ మేనేజర్ వెంకటమ్మ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చందనపల్లి-పజ్జుర్ జంక్షన్ ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, గ్రామస్థులు ప్రతిదినం ఎక్కువగా రాకపోకలు సాగిస్తున్నారని అన్నారు. రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేస్తే చందనపల్లి, ఖాజీ రామారం, అల్లిగూడెం, తానేదారుపల్లి, పజ్జూరు, ఎర్రగడ్డలగూడెం, వెంకటాద్రిపాలెం, గ్రామాల ప్రజలకు బహుళ సౌకర్యం కలుగుతుందని,నల్లగొండ నుండి సూర్యాపేట, సూర్యాపేట నుండి నల్లగొండకు వెళ్లే ప్రతి ఆర్టీసీ బస్ చందనపల్లి వద్ద ఆగేలా ఏర్పాటు చేయాలని కోరారు.అదే విషయంపై ఎంఎల్సీ నెల్లికంటి సత్యం డిఎం కు అధికారిక లేఖ రాసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న, పోతే సత్యనారాయణ, బొల్లు రవీందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



నల్లగొండ వార్త



# నక్కలగండి ప్రాజెక్టులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

వరద పరిస్థితి పై కలెక్టర్ సమీక్ష..





**డిండి, నవంబర్ 15, ప్రభాతవార్త,** డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్ట్, నక్కలగండి తండా ఆర్ అండ్ ఆర్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం పరిశీలించారు. గత నెల కురిసిన భారీ వర్షాల కారణంగా డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో వరద పరిస్థితిని ఆమె పరిశీలించారు. ముఖ్యంగా డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన నక్కలగంటి తాండ, అలాగే రిజర్వాయర్ కట్టను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులు 95 శాతం పూర్తయినందున తక్కిన 5శాతం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిండి ప్రాజెక్టు దిగువ బాగాన ఉన్న రైతులు జిల్లా కలెక్టర్ ను కలిసి ఊట నీటి కారణంగా తమకు ఇబ్బంది కలుగుతున్నదని, తమకు కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించాలని విజ్ఞప్తిచేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఆర్.డి.ఓ రమణారెడ్డి, పర్యవేక్షక ఇంజనీర్ భద్రు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ , డి.ఈ. చక్రపాణి, పవన్, తదితరులు ఉన్నారు.

# అంతర్ జిల్లా ఫుట్బాల్ క్రీడా పోటీలు ప్రారంభం

ఇన్చార్జి డిఆర్ఓ వై అశోక్ రెడ్డి




**నల్గొండ టౌన్ నవంబర్ 15, ప్రభాతవార్త:** క్రీడల వల్ల శారీరక దారుఢ్యం తో పాటు, మానసిక వికాసం కలుగుతుందని ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి అన్నారు. ఈనెల 14 నుండి 16 వరకు నిర్వహించనున్న 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అంతర్ జిల్లా ఫుట్ బాల్ క్రీడా పోటీలను శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని డాన్ బాస్కో పాఠశాలలో ప్రారంభించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ.. క్రీడలతో ఆరోగ్యంతో పాటు, ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అనేక అవకాశాలు కల్పిస్తున్నదని వీటిని సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి కనబడచడమే కాకుండా క్రీడలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా ఇన్చార్జి దగ్గుపాటి విమల, డిస్ట్రిక్ట్ సెక్రటరీ బొమ్మపాల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనం మంచి మిత్రుడితో సమానం తహసిల్దార్ అంజిరెడ్డి

*భువనగిరి రూరల్ నవంబర్ 15 ప్రభాతవార్త*

:58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని టిఎన్జీవో రాష్ట్ర నాయకులు మందడి ఉపేందర్ రెడ్డి భువనగిరి తహసిల్దార్ అంజిరెడ్డి,,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ లు ప్రారంభించి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రందాలయ సంస్థ అధ్యక్షులు ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో పలువురు మాట్లాడుతూ గ్రంథాలయంలోని పుస్తకాల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సమావేశంలో హైదరాబాద్ వాస్తవ్యులు పింగళి వెంకటకృష్ణ రావు రచించిన సుమారు 100 పుస్తకములను అతని కుమారుడు పింగళి పవన్ కుమార్ గ్రంథాలయానికి బహుకరించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన



అతిథులందరినీ శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ సంఘం జిల్లా అధ్యక్షులు కే మోహన్ రెడ్డి, కార్యదర్శి సుధీర్, గ్రంథపాలకులు టీ మధుసూదన్ రెడ్డి , జి రాజ్యలక్ష్మి ., సిహెచ్ రుకోదర్, కే జంపయ్య,గ్రంథాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి

**జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి**

*బీబీనగర్, నవంబర్ 15 ప్రభాతవార్త:*

ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని జిల్లా పరిషత్ సీఈవో ఎన్. శోభారాణి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మండల సమైక్య ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం సందర్శించారు. ధాన్యం సేకరణ కొనుగోలు పై రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులు తెచ్చిన ధాన్యాన్ని తేమశాతం వచ్చిన వెంటనే సేకరించి మిల్లులకు తరలించాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అంతకుముందు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం అనంతరం పంచాయతీ



కార్యదర్శులతో సమావేశం లో పాల్గొన్నారు. గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్ధం పనులు సోషల్ ఆడిట్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలి

**:నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

*రామన్నపేట, నవంబర్ 15(ప్రభాతవార్త:*

ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు వెళ్లాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. శనివారం అక్కెనపల్లి నాగేష్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రితిక క్లినిక్,మెడికల్ హాల్!! డయాగ్నస్టిక్ సెంటర్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్య సేవలో 20 సంవత్సరాలు అనుభవం కలిగిన డా.అరుణాదేవితో వైద్య సేవలు నిర్వహిస్తున్నామని మండల ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని క్లినిక్ నిర్వహకులు అక్కెనపల్లి నాగేష్



తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, గోదాసు పృథ్వి రాజ్,జెల్ల వెంకటేష్,రామిని రమేష్, వనం చంద్రశేఖర్,బండ దామోదర్ రెడ్డి,బొడ్డు సురేందర్ రావు,కోట సుధాకర్,ఎండి అక్రమ్, నక్క యాదయ్య,చలమల్ల లింగారెడ్డి,పల్లపు రాములు, బొంత మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా 93 కేసులు పరిష్కారం

**లోక్ ఆధాలత్ ను వినియోగించుకున్న కక్షి దారులు**



*రామన్నపేట, నవంబర్ 15 ప్రభాతవార్త*

రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 93 కేసులకు పరిష్కారం లభించింది. శనివారం రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, అదనపు ఇంఛార్జి ఎస్.శిరీష కోర్టు హాల్ లో ప్రత్యేక లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో క్రిమినల్ కేసులు, ప్రీ లిటికేషన్, భూ వివాద కేసులు 77, ఇతర పిటీ కేసులు 16 పరిష్కరించుకున్నారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజీ మార్గమే రాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలను పరిష్కరించుకోవడానికి కక్షి దారులు ముందుకు రావాలని సూచించారు. కోర్టు ప్రాంగణంలో లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం లు కలిసి పోలీస్ సిబ్బంది సమక్షంలో వివిధ రకాల కేసులు నిమిత్తం కోర్టు కి వచ్చిన వారికి లీగల్ సర్వీసెస్ ద్వారా కేసులు పరిష్కరించుకునే మార్గాలు, సూచనలు అందజేశారు. అనంతం వారికి లోక్ అదాలత్, లీగల్ సర్వీసెస్ కి సంబందించిన బ్రోచర్ లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన జక్కల ఐలయ్య

*సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 15 ప్రభాతవార్తజూబ్లీహిల్స్*

ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల వర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కల ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో శనివారం నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సన్మానించారు. పూలమాల శాలువాలతోసత్కరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు జూబ్లీహిల్స్ గెలుపు నిదర్శనం అన్నారు. ఈ గెలుపుతో రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనకు ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించారన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి కానుందనిఆశాభావం వ్యక్తం



చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యమని ఆయన వివరించారు.

# భువనగిరి వార్త

## అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా విద్యార్థులను ప్రోత్సహించాలి

**ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి**

*భువనగిరి రూరల్ నవంబర్ 15 ప్రభాతవార్త :*



విద్యార్థుల్లోని సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టి అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని జీనియస్ పాఠశాల లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ను పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి, చైర్మన్ పడాల శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ జ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవడానికి ఉపాధ్యాయులు శాస్త్రీయపరమైన బోధనలు చేయాలని,అంతర్జాతీయ స్థాయికి చేరుకునేలా బోధన చేయాలని తెలిపారు. కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తమ జ్ఞానాన్ని పెంచుకోవడానికి పరిశోధనాత్మకమైన నైపుణ్యాలు మెరుగుపరచుకోవడానికి సైన్స్ ఫెయిర్ ఒక మంచి అత్యుత్తమ వేదికగా నిలుస్తుందని అన్నారు. చైర్మన్ పడాల శ్రీనివాస్ ఉపేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి స్వర్ణలత, వైస్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి

**:తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్**




*రామన్నపేట, నవంబర్ 15 ప్రభాతవా*

చేనేతల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 20న నాంపల్లిలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర శాంతి కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఋణమాఫీ ప్రకటించినా ఇంతవరకు అమలు చేయడం లేదని, లక్షల కోట్ల బడ్జెట్ లో కేవలం 48 కోట్ల రూపాయలు చేనేత కార్మికుల ఋణమాఫీ ప్రకటించి సంవత్సరం దాటిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రాష్ట్రంలో 180 చేనేత సహకార సంఘాలు మంచిగా నడుస్తున్నాయని వాటికి ఎన్నికలు నిర్వహిస్తామని 2024 జులై మొదటి వారంలో హామీ ఇచ్చినట్లు, హామీలు ఇచ్చినా సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. నవంబర్ 20 వ తేదీన కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో చేనేతలు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం కార్యదర్శి ముషం నరహరి, గంజి అశోక్, వనం నర్సింహా, తొర్ర నర్సింహా, పెండెం భావనా ఋషి చేనేత కార్మికులు హాజరైనారు.

# న్యాయసాధన దీక్షను విజయవంతం చెయ్యాలి

**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్**

*మిర్యాలగూడ, నవంబర్ 15 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో, విద్యా ఉద్యోగాలలో బీసీ లకు 42!! శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు ఈ నెల 16న మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బీసీల న్యాయ సాధన దీక్ష నిర్వహిస్తున్నట్లు యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ తెలిపారు. శనివారం స్థానిక బీసీ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి తప్ప బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వాలు పనిచేయడం లేదన్నారు. బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42!! రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్నారు. బీసీల రిజర్వేషన్లకు చట్టబద్ధత లేకుండా ఎన్నికలకు ముందుకెళ్తే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లకు




అడ్డుకుంటున్న కొంతమంది అగ్రవర్ణాల కు బీసీలు త్వరలోనే తగిన బుద్ధి చెప్పే రోజులు ఉన్నాయని హెచ్చరించారు. నేడు మిర్యాలగూడ లో జరిగే న్యాయ సాధన దీక్షకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో.. దాసరాజు జయరాజ్, జక్క నాగేశ్వరరావు, పట్టేటి రమేష్, బోయిన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు




## సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



*పరకాల నవంబర్ 15 (ప్రభాత వార్త)*

సహకార సంఘాల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం విశేషంగా కృషి చేసిందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు మండలం పెంచికలపేట పిఎసిఎస్ ఆధ్వర్యంలో నీరుకుల్ల గ్రామంలోని కందిబండ వద్ద ధాన్యం సేకరణ డ్రై షెడ్ కు భూమి పూజ, ఫర్టిలైజర్ గోదాం డ్రై షెడ్ కార్యాలయానికి భూమి పూజ చేశారు. పిఎసిఎస్ చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పెంచికలపేట గ్రామంలో 72వ అఖిలభారత సహకార వారోత్సవాల సందర్భంగా పిఎసిఎస్ పెంచికల పేట నూతన భవనం ప్రారంభోత్సవం (నీరుకుళ్ళ లో) టీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావుతో కలిసి రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా జెండాను ఆవిష్కరించి, ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మనకు మనం అభివృద్ధి చేసుకునే వ్యవస్థ సహకార వ్యవస్థ అని, వ్యవసాయ రంగానికి సహకార వ్యవస్థ చాలా అవసరం అన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి వ్యవసాయంపై ఆధారపడి ఉందని, సహకార వ్యవస్థ ద్వారానే అభివృద్ధి సాధ్యం అని అన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, బ్యాంకింగ్, తదితర సేవలు అందిస్తున్నారన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. చేస్తున్న ప్రతి పనికి అధికారుల సహకారం ఉండడం వలనే ముందుకు పోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ సంజీవరెడ్డి, నాబార్డ్ డిడిఎం చంద్రశేఖర్, డీసీసీబీ సీఈవో వజీర్ సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## నందిపాడు పైవంతె న పనులు ప్రారంభం

*మిర్యాలగూడ, నవంబర్ 15. ప్రభాతవార్త:*

అద్దంకి నార్కట్ ప ల్లి ప్రధాన రహదారిపై పట్టణంలోని నందిపాడు చౌరస్తాల్లో జరిగే రోడ్డు ప్రమాదాల నివారణకు స్థానిక ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) ప్రత్యేక చొరవతో మంజూరు చేయించిన నందిపాడు పై వంతెన పనులు శనివారం ప్రారంభమయ్యాయి. నేషనల్ హైవే అధికారులు పనుల ప్రారంభ సందర్భంగా మాట్లాడుతూ గతంలో మంజూరై శంకుస్థాపన చేసిన పై వంతెననిర్మాణ పనులు సాంకేతిక కారణాలతో ఆలస్యం అయ్యాయని ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రత్యేక కృషితో నిర్మాణానికి అనుమతులు వచ్చాయన్నారు. పనుల ప్రారంభంలో భాగంగా మార్కింగ్ చేసి క్లియర్ చేస్తున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతంగా నిర్దిత సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. పై వంతెన



నిర్మాణ పనుల ను ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, 27 వార్డు శాంతినగర్ ఇన్చార్జి గొట్టుముక్కల లక్ష్మణాచారి, కాంగ్రెస్ పార్టీ పట్టణ సామాజిక మాధ్యమ కన్వీనర్ పాతూరు శరత్ లు పాల్గొని పరిశీలించారు.

## విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం డివిజన్ కమిటీ ఎన్నిక

*మిర్యాలగూడ, నవంబర్ 15 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఎన్నిక జరిగింది. శనివారం మిర్యాలగూడ లో ఏర్పాటు చేసిన సంఘ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్సి ఎస్టీ యూనియన్ నల్గొండ సర్కిల్ సెక్రటరీ చిట్యాల రాజు, ఎస్సి ఎస్టీ యూనియన్ నల్గొండ సర్కిల్ ప్రెసిడెంట్ జైపాల్ ల ఆధ్వర్యంలో జరిగిన సర్వ సభ్య సమావేశం లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. డివిజన్




ప్రెసిడెంట్ గా ఎన్. కొండల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కె. అశోక్, వైస్ ప్రెసిడెంట్ ఏ.బిక్షం జాయింట్ సెక్రటరీలు గా ఎం.కిరణ్ కుమార్, జనార్ధన్ లు డివిజన్ ఆర్గనైజర్ గా రవి నాయక్, డివిజన్ ట్రెజరర్ గా ఎం ఆంజనేయులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఈ రవి కుమార్, ఏ ఈ అమర్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కమలాకర్ ను ఢీకొన్న కారు

**..మరొక ఇద్దరికీ గాయాలు... కానిస్టేబుల్ కి తీవ్ర గాయాలు**

*...నాగారం నవంబర్ 15 ప్రభా త వార్త.*

మండల కేంద్రంలోని సూర్యాపేట-జనగాం జాతీయ రహదారిపై హెచ్పీ పెట్రోల్ బంక్ సమీపంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా జనగాం నుంచి సూర్యాపేట వైపు వెళ్తున్న కారు ఆపకుండా అది వేగంతో పోలీసులను ఢీకొట్టి వెళ్లిపోయాడు. ఈ ఘటనలో కానిస్టేబుల్ కమలాకర్‌కు తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉంది. అలాగే ముందు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారిని కారు ఢీకొనడంతో ఇద్దరికీ గాయాలు. దీంతో విషయాన్ని తెలుసుకున్న సీఐ నాగేశ్వరరావు ఘటన స్థలానికి చేరుకొని కానిస్టేబుల్ తో పాటు మరో ఇద్దరిని చికిత్స నిమిత్తం సూర్యాపేటకు తరలించారు.



## బాల్యవివాహాలు, మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయాలి

**స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి కృష్ణవేణి బాల్యవివాహాలు, మత్తు పదార్థాలు, డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన**

*చిట్యాల రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త*




:బాల్యవివాహాలు, మత్తు పదార్థాలు, డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్త్రీ, శిశు సంక్షేమశాఖ జిల్లా అధికారిణి కృష్ణవేణి అన్నారు. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా శనివారం చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, మత్తు పదార్థాలు, డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులు, చిన్నారులు, కిషోరబాలికలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ అంశాలపై విద్యార్థినీలకు వివరించారు. 18 సంవత్సరాల వయసు నిండకముందు పెళ్లిలు చేయడంతో సంసార జీవితాన్ని మోయలేక ఎన్నో అనర్థాలకు దారి తీస్తుందన్నారు.




బాల్యవివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని, ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే 1098కు సమాచారమివ్వాలని కోరారు. పిల్లల భద్రతపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఐసీడీఎస్ సీడీపీవో లావణ్య మాట్లాడుతూ ఆడపిల్లలు నేటి సమాజంలో ధైర్యంగా ముందుకు సాగేందుకు చట్టపరమైన రక్షణ విషయాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాల్యవివాహాలు శారీరక, మానసిక ఆరోగ్యంపై చూపే దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. భరత్ తేజ మాట్లాడుతూ డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని సూచించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగమణి ప్రీస్కూల్ విద్య ప్రాధాన్యం, చిన్నారుల అభివృద్ధిలో అంగన్వాడీల పాత్రను వివరించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోగికార్ రమాదేవి, హేమలత, అంగన్వాడీ టీచర్లు లక్ష్మమ్మ, శమంత, ఇందిర, కళమ్మ, ఉపాధ్యాయులు మసరం శ్రీనివాస్, అండాలు, వెంకట్రావు, షరీఫ్, ఉప్పల పద్మ, రాంరెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, జూనియర్ అసిస్టెంట్ నరసింహ, అంగన్వాడీ ఆయాలు కవిత, కిష్టమ్మ, లక్ష్మమ్మ, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

# పోరాట ఉద్యమాల చరిత్ర కమ్యూనిస్టులది



హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 15, ప్రభాతవార్త

:దేశ స్వాతంత్రం పోరాటంతో పాటు ప్రజా, కార్మిక, కర్షక ఉద్యమాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని సిపిఐ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు లు అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణ సిపిఐ పార్టీ కార్యాలయం లో పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్స వాల కరపత్రాన్ని స్థానిక నాయ కులతో కలిసి వారు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 15 నుండి 21 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మూడు ప్రచార జాతాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గద్వాల నుండి ప్రారంభమయ్యే పార్టీ ప్రచార జాతాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఎం బాలనరసింహలు పాల్గొంటారని, ఈ జాత నవంబర్ 20 న హుజూర్ నగర్ కు చేరుకుంటుం దని తెలిపారు. అట్టడుగు పేద బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం, వారి సమానత్వం కోసం, దోపిడి, హింస నుండి కాపాడడం కోసం కమ్యూనిస్టుల ఉద్యమాలు, పోరాటాలు, చేసిన త్యాగాలు జాతి ఏనాటికి జాతి మరవద న్నారు. డిసెంబర్ 26న ఖమ్మం లో నిర్వహించే బహిరంగ సభలో కమ్యూని స్టుల చరిత్రను ప్రజల కు యువతకు తెలియజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపి ఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కా ర్యవర్గ సభ్యులు కంబాల శ్రీని వాస్, దేవరం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య, దొంతగా ని సత్యనా రాయణ, యల్లావుల రమేష్, చేన్నగాని సైదులు, జడ వెంకన్న, ఇందిరాల వెంకటేశ్వర్లు, జక్కుల రమేష్, జక్కుల రమణ తదిత రులు పాల్గొన్నారు.

# చిల్లేపల్లిలోని రైస్ మిల్లులో తూకంలో అవకతవకలు

### .... ట్రాక్టర్ కు 95 కిలోల తక్కువతూకం ....... రైతుల ఆగ్రహం

నేరేడుచర్ల నవంబర్ 15 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం చిల్లేపల్లిలోని అవనీ రైస్ మిల్లులో రైతులు విక్రయించిన దాన్యంతూకంలో శనివారం అవకతవకలు జరిగినట్లు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు, రైతుల వివరాల ప్రకారం కొండ ముసలయ్య తదితర రైతులు మిల్లులో అమ్మడానికితెచ్చిన ధాన్యాన్ని మిల్లు ఆవరణలో ఉన్న వే బ్రిడ్జిలో తూకం వేయగా 7880 కిలోలు రాగా ధర గిట్టుబాటు కావడం లేదని అదే ట్రాక్టర్ ను మరొక మిల్లుకు తీసుకొని వెళ్లగా 7975 కిలోల తూకం వచ్చి 95 కిలోల తేడా ఉన్నట్లు గుర్తించారు, తాము ఆరుగాలం శ్రమించి పెట్టుబడులు పెట్టి పండించిన పంట మిల్లుకు తీసుకొని రాగా ఒక్కొక్క ట్రాక్టర్ కు





సుమారు ఒక క్వింటా దాన్యం తూకం తక్కువ చూపించి రైతులను మోసం చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ విషయంపై స్థానిక ఎస్ఐ రవీందర్ కు సమాచారం ఇవ్వగా ఆయన వెంటనే మిల్లుకు రాగా రైతులు వే బ్రిడ్జి తూకాల స్లిప్పులను చూపించి తూకంలో తేడాను వివరించారు, ఎస్ఐ వే బ్రిడ్జి స్లిప్పులను పరిశీలించి రైతులతో మాట్లాడి తూనికల కొలతల అధికారితో తూకంలో గల తేడాలను నిర్ధారణ చేపించి అనంతరం విచారణ చేసి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పేర్కొన్నారు, అవనీ మిల్లులో తూకంలో అవకతవకలు జరిగినందున సీజన్ లో కొనుగోలు చేసిన ప్రతి రైతు నష్టపోయినందున రైతులందరికి తూకంలో తేడా డబ్బులను చెల్లించే విధంగా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రైతులకు కోరుతున్నారు




## ముదిరాజు వనభోజన కార్యక్రమంలో పాల్గొనాలి



హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 15, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ పట్టణం లో ఫణిగిరి రామస్వామి గట్టు వద్ద ఆదివారం ముదిరాజ్ సంఘం ఆత్మీయ కార్తీక మాస వన భోజ నాల కార్యక్రమంలో పాల్గొనాలని పలువురు ముది రాజ్ సంఘం నాయకులు శనివారం పిలుపు నిచ్చారు. వనభోజనాల కరపత్రా న్ని పలువురు ముదిరాజు నాయకులు ఆవిష్కరించారు. అనంత రం వారు మాట్లాడుతూ ముదిరా జ్ ఐక్యతను చాటే విధంగా నిర్వ హించే కార్తీకమాస వన భోజన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు విధిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కంటు నాగరాజు, లక్క వెంకన్న, మద్దం నాగేందర్,మామిడి మంగ మ్మ, ఇంటి రవి, ములకల పల్లి లక్ష్మ ణ్, శీలం వెంకటేశ్వర్లు, కంటి వినోద్, ఆత్కూరు వెంకటేష్ పంగ రమేశ్ కుమ్మరబోయిన శ్రీను, ములకలపల్లి సత్యం, చింతకా యల సీతయ్య, శీను, వెంకటాద్రి, ముదిరాజ్ హమాలీ కార్మికులు, తదితరులు పాల్గొ న్నారు.

## యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నేరేడుచర్ల నవంబర్ 15 ప్రభాతవార్త





నేరేడుచర్ల టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు, అధ్యక్షులుగా ఆర్. శ్రీనయ్య ఉపాధ్యక్షులుగా రామానుజ్నన మహిళా ఉపాధ్యక్షులుగా ఎంమాధవి కోశాధికారిగా వి.వరప్రసాద్ప్రధాన కార్యదర్శిగా బి.అక్కయ్య బాబు,కార్యదర్శులుగా బి.వెంకటేశ్వరరావు,బి.మంజుల ,ఏ.అన్నపూర్ణ,వై.జానయ్య , ఆడిటర్ గా కె.వెంకటేశ్వరరావు, ఓట్ కన్వీనర్ గా వి. రవీందర్ రెడ్డి అక్కడమిక్ సెల్ కన్వీనర్ గా వి.శ్రీనివాసరావు ,మహిళా కమిటీ కన్వీనర్ గా ఎండి. మజీదాబేగం సాంస్కృతిక విభాగం కన్వీనర్ గా పి. వెంకటేశ్వర్లు ,క్రీడా విభాగం కన్వీనర్ గాఏం యాదగిరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల కాంప్లెక్స్ కన్వీనర్ ,కో కన్వీనర్లుగా చల్లా వెంకటేశ్వరరావు, ఎస్ డిహుశ్రున్ఏ.అశోక్ కుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్నె కాంప్లెక్స్ కన్వీనర్ కో కన్వీనర్లుగా ఎన్. గోపికె.కృష్ణవేణి బి జైహింద్ లు ఎన్నిక కాగా ఎన్నికల పరిశీలకులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ వ్యవహరించి నూతన కమిటీ ని ప్రమాణ స్వీకారం చేయించారుఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ నాయకులుఎల్.శ్రీనివాసరావు, నాగండ్లనరసింహ రావు , కె.వెంకటేశ్వరరావు, బి.వెంకట నరసయ,ఎన్ .వెంకటేశ్వర్లు,టి.రాఘవరెడ్డి ,జి.రామారావు ,కె.ఎల్లయ్య బి.వెంకటేశ్వరరావు మహిళా ఉపాధ్యాయినీలు, ఎం.మాధవి ఏ.అన్నపూర్ణ , బి మంజుకె.కృష్ణవేణి పాల్గొన్నారు

## వైభవంగా సామూహిక సత్యదేవుని వ్రతములు

మేళ్ళచెర్వు నవంబర్ 15 ప్రభాత వా



స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ షిరిడి సాయి బాబా, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ దుర్గాదేవి, శ్రీగణపతి ఆలయాలలో శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణాఆలయం, శ్రీ విజయ గణపతి ఆలయాలలో శనివారం కార్తీక మాసోత్స వ కార్యక్రమాలలో భాగంగా ఉత్పత్తి ఏకాదశి సందర్భంగా సామూహిక శ్రీసత్యనారాయణ స్వామి వ్రతములు శ్రీవిష్ణుసహస్ర నామపారాయణములు, పంచామృత అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, దీప ప్రార్థనలు గోమాతకు పూజలు, దైవ నామ స్మరణ భజనలు, ఆకాశదీపోత్స వములు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి : నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డి, తో పాటు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

## పురవీధుల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

మేళ్లచెరువు నవంబర్ 15 ప్రభాతవా

మ్తండలకేంద్రమైనమేళ్లచెరువులో ,మండలంలోని కందిబండ గ్రామంలో శనివారం డిఎల్పిఓ పార్థ సారధి పురవీధుల పరిశుభ్రత కార్యక్రమాలు పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ మాట్లాడుతూ గ్రామాలలో పురవీధులు మురికి కాలువల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని దోమలను నివారించాలని కోరారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమాలలో కార్యదర్శులు అబ్దుల్ ఫరీద్, షేక్ రషీద్ , గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

మేళ్లచెరువునవంబర్ 15 ప్రభాతవా



వ్తెంకట్రాంవ్పురం గ్రామంలో గల ప్రాధ్విక్ోన్నత్ పాఠశాలలో శనివారం మధ్యాహ్నం భోజనమును ఎంపీడీవో ఖాజా అస్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని నాణ్యతగా ఉండాలని పాఠశాలలో పరిశుభ్రత పాటించాలని అన్నారు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా మధ్యాహ్న భోజనం సక్రమంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఆకాశపు పవన్ కుమార్ ప్రధాన ఉపాధ్యాయులు రామకోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## టీబీ వ్యాధిని పూర్తిస్థాయిలో నిర్మూలించాలి

మేళ్లచెరువు నవంబర్ 15 ప్రభాతవా



వ్త్ండ్లంలోని వెంకటరాంపురం గ్రామంలో శనివారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత టీబీ నివారణ శిబిరాన్ని నిర్వహించారు టీబీకి సంబంధించిన కొంతమంది అనుమానితులకుఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. టీబీ నోడల్ అధికారి రాములు మాట్లాడుతూ టీబీ వ్యాధిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు వైద్యశాఖ, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. టీబీ వ్యాధి సోకిన వారికి ఉచితంగా మందులు ఉచితంగా ఆహారం అందిస్తామని అన్నారు.టీబీ వ్యాధిని నిర్మూలించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామంలో ఎవరికైనా ఎలాంటి టిబి వ్యాధి పట్ల అనుమానాలు ఉన్నయెడల శిబిరంలో పరీక్ష చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో గ్రామ కార్యదర్శి ఆకాశపు పవన్ కుమార్, వైద్యబృందం శ్రీనివాసరెడ్డి, హైమావతి,లక్ష్మీ్మ మీరాభి ,లక్ష్మీ ్మ, కళ్యాణి మరియమ్మ పాల్గొన్నారు

## యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

గరిడేపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త :





మండల టీఎస్ యుటిఎఫ్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నట్లు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తెలిపారు. మండల నూతన అధ్యక్షులుగా బి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా జి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా బి నవీన్ కుమార్, కె రేణుక, కోశాధికారిగా ఏ లక్ష్మీ ్మనారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి విద్యార్థుల సర్వతో ముఖ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. సంఘం జిల్లా కార్యదర్శి బాల సైదిరెడ్డి, జిల్లా ఆడిట్ కన్వీనర్ సాంబయ్య, జిల్లా కన్వీనర్ శీనయ్య, మండల కన్వీనర్ ఆర్ రవీందర్ ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

# సీసీఐతో రైతుల కష్టాలు.. కేంద్ర పరిమితులతో ఇబ్బందులు



**ఆలేరు, నవంబర్ 15, ప్రభాతవా**

ఆరుకాలం శ్రమించి పండించిన పత్తిని అమ్ముకునే సమయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు దళారుల ఒత్తిడి, మరోవైపు ప్రభుత్వ నిబంధనల భారంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుకింగ్ చేసుకుని సీసీఐ మిల్లులకు చేరుకున్న రైతులు అక్కడ కొత్త సమస్యలతో ఎదురెదురవుతున్నారు. ఎకరానికి కేవలం ఏడు క్వింటాల పరిమితి విధించడంతో పుష్కల దిగుబడి వచ్చిన పత్తిని ఒకేసారి అమ్ముకోవడం సాధ్యంకాక రైతులు పలుమార్లు క్యూల్లో నిలబడాల్సి వస్తోంది. ఒకే వాహనంలో ముగ్గురు రైతులు జతగా పత్తిని తెచ్చినా, వ్యక్తిగతంగా ఏడు క్వింటాల పరిమితి కారణంగా రోజులో మూడు-నాలుగు సార్లు లైన్లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఉదయం నుండి రాత్రి వరకూ చలిలో ఆకలితో వేచి ఉండాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఓటీపీ పంపడంలో ఆలస్యం, ధృవీకరణలో జాప్యం జరగడంతో రైతులు గంటల తరబడి మిల్లుల వద్దనే నిలబడాల్సి వస్తోంది. రైతుల సమస్యలపై స్పందించే నాధుడు కనిపించడంలేదని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతు కుళ్ళ మంగమ్మ ఆవేదన.........మా వద్ద ఉన్న మూడు ఎకరాల్లో పత్తి సాగు చేశాం. వర్షాలకు చాలా వరకు నష్టపోయాం. నా భర్త పేరు మీద ఒక ఎకరం, నా పేరు మీద రెండు ఎకరాల్లో పత్తి పండించాం. మద్దతు ధర కోసం సీసీఐ మిల్లుకు తీసుకెళ్లాము. ఎకరానికి ఏడు క్వింటాల పరిమితి ఉండడంతో రెండు సార్లు ఓటీపీలు, రెండు సార్లు క్యూలో నిలబడాల్సి వచ్చేసింది. ఉదయం నుండి రాత్రివరకు లైన్లో నిలబడి అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చింది, అని మంగమ్మ ఆవేదన వ్యక్తం చేసింది.

# మధ్యాహ్న భోజన నాణ్యతను పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

## కలెక్టర్ హనుమంతరావు

**మోటకొండూర్, నవంబర్ 15, ప్రభాతవార్త:**





విద్యార్థుల మధ్యాహ్న భోజన నాణ్యతను పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండలంలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామం లోని జిల్లా పరిషత్ హైస్కూల్ ని శనివారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థు లకు నాణ్యమైన భోజనం అందించని ఏజెన్సీలపై, సక్రమంగా పర్యవేక్షించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. స్కూల్ లో మధ్యాన్న భోజనంలో విద్యార్థులకి రోజు ఇచ్చే భోజనం తనికి చేశారు. విద్యార్థు లకి ఇచ్చే ఆహారంలో సరిపడా పప్పు లేదు, కూరగాయలు కూడా ఎక్కువగా లేవు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోక పోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోజు విద్యార్థులకి మెనూ ప్రకారం ఇవ్వాల్సిన ఆహారాన్ని ఇవ్వాలని ఆదేశించారు. స్కూల్ లో విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడారు. జిల్లా స్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీల్లో బాలురు, బాలికల టీమ్ లో 1,2 పతకాలు సాధించిన తెలుసుకుని వారిని అభినందించారు. క్రీడల్లో లాగా చదువులో కూడా సత్తా చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

**ఆలేరు, నవంబర్ 15, ప్రభాతవా**



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ సమకూరుస్తోందని తెలిపారు. ఇప్పటి వరకు 140 మంది రైతుల నుండి 20,237 బస్తాల వడ్లు కొనుగోలు చేసి, మొత్తం రూ. 1 కోటి 50 లక్షలు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ శ్రీనివాస్, సూపర్వైజర్ శ్రీనివాస్, ఏ ఈ ఓ శివకుమార్, ఎఫ్ పి ఓ చైర్మన్ వస్పరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**తుర్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవా**



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన పోతరాజు లింగయ్య అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబానికి మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం ,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి వారికి లక్ష పుష్పార్చన.

**యాదగిరిగుట్ట, నవంబర్ 15,ప్రభాతవార్త:**



శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి ఏకాదశి పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ప్రధాన ఆలయంలో ముఖ మండపంలో ఉత్సవ మూర్తులను వివిధ పట్టువస్త్రాలు, బంగారు, వజ్ర వైఢూర్యాలతో దివ్య మనోహరంగా అలంకరించిన అర్చక స్వాములు ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. సుగంధ పరిమళ పుష్పాలతో లక్ష పుష్పార్చన చేపట్టారు. పాంచరాత్రాగమానుసారంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేదపండితులు, అధికారులు పాల్గొన్నారు. శ్రీ స్వామివారి దేవస్థానానికి శనివారం ఆదాయం 54 లక్షల 94 వేల 232రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలకు ల్యాబ్ రసాయనాలను అందజేయడం అభినందనీయం

**తుర్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవా**

ప్రభుత్వ పాఠశాలలకు సాధారణ ల్యాబ్ 40 రకాల రసాయనాలను జే ఐ టీచ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అందజేయడం అభినందనీయమని డీఈవో సత్యనారాయణ అన్నారు. శనివారం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్లో జిల్లాలోని 105 ప్రభుత్వ పాఠశాలలకు సాధారణ ల్యాబ్ 40 రకాల రసాయనాలను పంపిణీ చేశారు. మాట్లాడుతూ మోడల్ స్కూల్ లో అధ్యాపకునిగా పనిచేయుచున్న కోట నవీన్ కుమార్ స్నేహితుడు జే ఐ టీచ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో డాక్టర్ శివప్రసాద్ కస్తూరితో కలిసి గత రెండు సంవత్సరాల్లో ప్రభుత్వ పాఠశాలలను సందర్శించినప్పుడు అనేక పాఠశాలల్లో ప్రాథమిక కెమిస్ట్రీ ల్యాబ్ రసాయనాలు లేని సమస్యను గుర్తించి దీంతో విద్యార్థులు ప్రయోగకంగా నేర్చుకునే అవకాశం కోల్పోతున్నారని, గ్రహించి పాఠశాలలకు ల్యాబ్ రసాయనాలను అందజేయడం జరిగిందన్నారు. డాక్టర్ శివప్రసాద్ కస్తూరి విద్య సామాజిక అభివృద్ధికి ఎల్లప్పుడు అండగా ఉంటున్నారని అన్నారు. .ప్రభుత్వ పాఠశాలల్లో రసాయనాల పంపిణీకి సహకారం అందించిన కోట నవీన్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అంబటి శోభారాణి, ఉపాధ్యాయులు వినోద రాణి , కార్తీక్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు




## పనికిరాని పెద్దలను కాపాడుతూ,

## చిన్న ఉద్యోగులను తొలగిస్తున్న మదర్ డైరీ....

*ప్రక్షాళన పేరుతో అన్యాయం.... రాజరాజు ఏజెన్సీ తో నష్టాలు.*
*... బకాయి బిల్లులు చెల్లించక ఎన్డిడిపి సాకుతో కాలయాపన.*
*...1000 లీటర్ల లోపు పాల సేకరణ బల్క్ుల సెంటర్లతో నష్టాలు.*

**... రాజాపేట, నవంబర్ 15, ప్రభాతవార్త :**

మదర్ డైరీలో అక్రమాలు అన్యాయాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆరుగాలం శ్రమించి పెట్టుబడికి వచ్చే ఆదాయానికి పొంతన లేకుండా ఇబ్బందులు పడుతున్న పాడి రైతులను పట్టించుకోకుండా రాజకీయాలతోడై సమస్యలు పరిష్కారం కావడం లేదు. రైతులకు ఏడు బిల్లులు పెండింగ్ లో ఉన్నప్పటికీ పరిష్కార దిశగా ఎక్కువ శాతం పాలకవర్గం, ఉద్యోగులు ఆలోచించడం లేదు. ఎన్డిడిపిలో విలీనం రాజకీయం చోటు చేసుకోవడంతో ముందుకు సాగడం లేదు. 1000 లీటర్ల లోపు పాల సేకరణ ఉన్న దాదాపు పది బిసియు లపై, అడ్డగోలు వేతనాలు తీసుకుంటూ పనికిరాకుండా ఉన్న ఉద్యోగులపై స్పందించని మదర్ డైరీ అధికారులు పాలకవర్గం చిన్న ఉద్యోగుల పట్ల కర్కషంగా వ్యవహరిస్తున్నారు. మదర్ డైరీ పరిధిలో రఘునాథపురం లో వెయ్యి లీటర్లు, చౌటుప్పల్ లో 450, తుంగతుర్తి 922 సూర్యాపేట 695, హాలియా 339, మల్లేపల్లి 985, నకిరేకల్ 592, తాండూరు 516 లీటర్ల పాల సేకరణ జరుగుతున్నట్లు లెక్కలు ఉండగా మెయింటెనెన్స్ విషయంలో ఎక్కువ ఖర్చు, తక్కువ ఆదాయం వుంది. సమీప మిల్క్ చిల్లింగ్ సెంటర్లో బీసీయూలను కలిపి వృద్ధా ఖర్చు ఆదా చేయాల్సి ఉండగా రాజకీయాలు తోడై పరిష్కరించలేకపోతున్నారు. అడ్డగోలు జీతాలు ఉన్న ఉద్యోగులు విధులకు హాజరు కావడంలేదనే విషయాన్ని ఓ డైరెక్టర్ అధికారుల దృష్టికి తీసుకువచ్చినా ఏమాత్రం స్పందన లేదని తెలుస్తోంది. పెద్ద హోదాలలో ఉన్న అధికారులు పాలకవర్గం దురాలోచన కొనసాగుతున్నంత వరకూ మద్దర్ డైరీ పరిస్థితి రాను రాను మరింత అద్వానంగా ఉండడమే కాకుండా అవసరమైతే మదర్ డైరీ కి మూతపడే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి.

## విద్యార్థి కీర్తి కుమార్ ని అభినందించిన కలెక్టర్

**మోటకొండూర్, నవంబర్ 15, ప్రభాత వార్త:**



మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంత రావు శనివారం ఆకస్మిక తనికి చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థి కీర్తి కుమార్ మాకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని కలెక్టర్ ని అడిగారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఎం పీ డీ వో ఇందిర తో మాట్లాడి విచారిం చగా వారికి ఇల్లు కట్టుకోవడానికి స్థలం లేదని వారి ఎల్ టూ జాబి తా లో ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఎం పి డి ఓ ద్వారా కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. ఇల్లు రాలేదని ధైర్యంగా అడిగిన విద్యార్థి కీర్తి కుమార్ ని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ గఫర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, అధికారులు, విద్యార్థిని విద్యా ర్థులు తదితరులు ఉన్నారు.

## లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**ఆలేరు, నవంబర్ 15,ప్రభాతవా**

ఆలేరు లారీ ఓనర్స్ అసోసియేషన్ మాజీ సభ్యుడు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ జీవనోపాధి సాగించడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్న సందర్భంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి వలి నిర్ణయంతో సభ్యులందరి అభిప్రాయంతో మాజీ సభ్యుడు బాలరాజు కు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఆలేటి అజయ్, సభ్యులు పత్తి వెంకటేష్, ముక్క నరసింహ, గోపగాని రాఘవేందర్, బోడపట్ల రాజు, గోల్కొండ రమేష్ పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాద నివారణపై అవగాహన ర్యాలీ

తుంగతుర్తి. నవంబర్ 15. ప్రభాతవార్త.


ప్రయాణాల సమయంలో రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థుల కు అవగాహన కలిగి ఉండాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటిఅభినయ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కోరుకుప్పల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ!!హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోను పిల్లలకు బైకులు ఇవ్వొద్దన్నారు. వేగం వద్దు... ప్రాణం ముద్దు అంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజమోహన్, అధ్యాపకులు పుల్లయ్య, గణేష్, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ క్యాస్ట్రో, వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్




గౌడ్, పసుల అశోక్ యాదవ్, షేక్. వలీ, చింతకుంట్ల హరీష్, మరికంటి వెంకటేష్, బొంకూరి రంజిత్, లకావత్ ప్రకాష్, అక్బర్, పవన్, జటంగి మహేందర్, అబ్దుల్, శ్రీకాంత్, మహేష్, నరేష్, వరుణ్, రామలింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మోలిక వసతులు కరువు

తుంగతుర్తి. నవంబర్ 15. ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక వసతులు కల్పించవలసిన బాధ్యత ఐకెపి నిర్వాహకులకు ఉంది కానీ ఐకెపి నిర్వాహకులు ఆ బాధ్యతను నెరవేర్చడం లేదు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మంచి నీటి సౌకర్యం , విద్యుత్ సౌకర్యం, టెంటు, వాచ్మెన్ ,హెల్త్ కిట్టు మొదలైన మౌలిక వసతులు కల్పించాలి వాటితోపాటు టార్పాలిన్లు ఒక కేంద్రానికి 15 ఇవ్వాలి .కానీ ఇచ్చిన టార్పాలిన్లు నిర్వాహకులు ఉండడం కోసం చిన్న చిన్న గుడిసెలు వేశారు. దీంతో రైతులకు టార్పానీలు అందకుండా పోయాయి.కానీ ఐకెపి నిర్వాహకులు మండలంలో ఎక్కడ కూడా మౌలిక వసతులు కల్పించినట్లు దాఖలాలు లేవు. మండలంలో 23 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒకటి రెండు కేంద్రాలకు తప్ప ఏ కేంద్రానికి కూడా మౌలిక వసతులు లేవు దీంతో రైతులు మంచినీటి కోసం ,నీడ కోసం ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట వాచ్మెన్లు లేకపోవడంతో రైతులే ధన్య బస్తాల కోసం కాపులా ఉండవలసి వస్తుంది .అధికారులు పర్యవేక్షణ చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు .ఐకెపి కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి తడక మల్ల నర్సయ్య ( రైతు తుంగతుర్తి) ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడంలో నిర్వాహకులు ఎక్కడ వసతులు కల్పించలేదు. కేంద్రాలలో మంచినీటి సౌకర్యం హెల్త్ కిట్లు విద్యుత్తు వాచ్మెన్లు ఏర్పాటు చేయలేదు. అధికారులు మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలి.

## బీహార్ బంపర్ విజయం

### అర్వపల్లిలో బీజేపీ కార్యకర్తల జేజేలు

జాజిరెడ్డిగూడెం నవంబర్ 14 (ప్రభాత వార్త)

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డిఏ బంపర్ విజయం సాధించడంతో అర్వపల్లి బీజేపీ శ్రేణుల్లో శుక్రవారం రాత్రి ఘనమైన సందడి నెలకొంది. ఫలితాలు ప్రకటించగానే కార్యకర్తలు పటాకులు పేల్చి, స్వీట్లు పంచుకుంటూ ఆనందోత్సవాల్లో పాల్గొన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంపై ప్రజలు మరోసారి నమ్మకం ఉంచిన ఫలితమిదేనని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా దేశం భద్రత, అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సాధించిన పురోగతినే బీహార్ ఫలితాలు ప్రతిఫలిస్తున్నాయని అన్నారు. రాబోయే కాలంలో"అఖండ భారత్" లక్ష్యంతో మరింత శక్తివంతమైన పాలన కొనసాగుతుందని అభిప్రాయపడ్డారు.శుక్రవారం రాత్రి జరిగిన ఈ సంబరాల్లో యువమోర్చా మండల అధ్యక్షులు జిన్నే అశ్విన్ ముదిరాజ్, మండల అధ్యక్షులు కూర శంకర్ ముదిరాజ్, బీజేపీ జిల్లా నాయకులు భైరబోయిన నాగయ్య ముదిరాజ్, కీర్తి వెంకటేశ్వర్లు, బింగి రమేష్ యాదవ్, పాక వీరేష్ యాదవ్, చెవ్వ సురేష్ ముదిరాజ్, నల్లగుంట్ల నరేష్, బుర్ర జనార్ధన్, వేముల సత్తయ్య, మోరపాక రాములు, పులకరం నాగరాజు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేటలోని ఇమాంపేట మోడల్ స్కూల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. భరతమాత, తెలంగాణ తల్లి, నెహ్రూ, కోయ శ్రీ, అల్లూరి సీతారామరాజు, అన్నదాత తదితర వేషధారణ లో విద్యార్థులు అలరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాలకు ముందు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. ప్రిన్సిపాల్ పి. సైదులు మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ నాయకుల ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ఉన్నత లక్ష్యాల మేల్కొని సాధనకు కృషి చేయాలన్నారు. బాలల దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రాముఖ్యతను సత్యనారాయణ



వివరించారు. ఉపాధ్యాయులు జిలాని, నాగలక్ష్మి పాఠశాలకు మొక్కలను బహుకరించారు. విద్యార్థులకు క్రీడలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమం ప్రారంభనానికి ముందు జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అశోక్, ఉపాధ్యాయులు, సిబ్బంది

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంపీడీవో సునీత

..నూతనకల్.. నవంబర్ 15 ప్రభాతవార్త..

మండల పరిధిలోని పెదనెమిల, ఎర్రపహాడ్ గ్రామాలలోని జిల్లా పరిషత్ హైస్కూల్,మండల ప్రాథమిక పాఠశాలలలోని విద్యార్థులకు,అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం పథకాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సునీత శనివారం పరిశీలించారు..నిల్వ ఉన్న సన్న బియ్యం ను తనిఖీ చేశారు.అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు.అనంతరం దిర్శనపల్లి గ్రామపంచాయతీలో కొత్తగా నిర్మిస్తున్న ఏ డబ్బు డబ్బు సెంటర్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సత్యవతి,వినోద్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## వయోవృద్ధుల ర్యాలీ

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)




అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా శనివారం సూర్యాపేట లో గాంధీ పార్కు నుండి మినీ ట్యాంక్ బండ్ వరకు వయోవృద్ధుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఆదేశానుసారం జిల్లా సంక్షేమ అధికారి కె నరసింహా రావు జెండా ఊపి ప్రారంభించారు.వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి సంక్షేమం కోసం పాటు పడుతున్నామని తెలిపారు.తల్లి దండ్రుల బాధ్యత పిల్లలదే అని వారిని జాగ్రత్తగా చూసుకోవాలని లేనిచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.గాంధీ పార్కు నుండి ర్యాలీగా వయోవృద్ధులు నినాదాలు ఇచ్చుకుంటూ మినీ ట్యాంక్ బండ్(సద్దల చెరువు )వరకు పాల్గొన్నారు. ట్యాంక్ బండ్ వద్ద వయో వృద్ధుల అవగాహనా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో వయో వృద్ధుల కమిటీ మెంబెర్స్ !! వయో వృద్ధుల అసోసియేషన్ అధ్యక్షులు ,సభ్యులు హమీద్ ఖాన్,కృష్ణ రెడ్డి,రామకృష్ణ రెడ్డి ,కాకి మల్లారెడ్డి, సిడిపివో లు ,సుబ్బలక్ష్మి ,కిరణ్మయి, శ్రీజ,,సూపర్ వైజర్స్ ,వినోద్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ లో అంతరాయం

తుంగతుర్తి . నవంబర్ 15 . ప్రభాతవా

మండల కేంద్రంలో నేడు విద్యుత్తు అంతరాయం ఉంటుందని విద్యుత్ ఎ ఈ సురేందర్ తెలిపారు శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా ఆదివారం విద్యుత్ లో అంతరాయం ఉంటుందని ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేయబడుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## తేమ శాతం కలిగిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



.. నూతనకల్.. నవంబర్ 15 ప్రభాతవార్త.

.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం కలిగిన,ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి మల్లారెడ్డి నిర్వాహకులకు సూచించారు.శనివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఎర్రపహాడ్ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తేమశాతాన్ని పరిశీలించారు.17 శాతం లోపు తేమ ఉండేలా ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకట్ రెడ్డి, ఎఫ్ పి సి సీఈవో శైలజ, ఐకెపి నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి

చౌటుప్పల్, నవంబర్ 15 ప్రభాతవా

రాజీ మార్గమే రాజమార్గమని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి తెలిపారు. చౌటుప్పల్ కోర్టులో శనివారం జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి ఆధ్వర్యంలో స్పెషల్ మెగా లోక్ అదాలత్ ఘనంగా నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ కార్యక్రమం లో పెద్దఎత్తున కక్షి దారులు పాల్గొని వివిధ రకాల కేసు లను రాజీవ్ మార్గంలో పరిష్కరించుకున్నారు. కోర్టు కేసుల వల్ల ఒకరిపై మరోకరికి కక్షలు పెరగడంతో పాటు సమయం, డబ్బులు వృధా అవుతాయని, మానసిక ఆందోళన కలుగుతుందని, కక్షి దారులు వాస్తవాలను గుర్తించి రాజీ మార్గంలో తమ కేసులను పరిష్కరించుకోవాలని జడ్జి మహతి వైష్ణవి సూచించారు. న్యాయవాదులు కూడా కక్షి దారులకు వాస్తవాలను




వివరించాలన్నారు. ఈ కార్యక్రమం లో భారసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలపతి, జనరల్ సెక్రటరీ పడమటి మహిపాల్ రెడ్డి, పీపీ కాజా మోహినుద్దిన్, జీపీ మాక్షల నర్సింహా గౌడ్, న్యాయవాదులు తాడూరి పరమేష్, జక్కర్తి శేఖర్, డి శ్రీశైలం, జి రవిందర్, రాఘవేంద్ర, జంగయ్య, బడుగు శ్రీకాంత్, పి పరమేష్, సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 15 ప్రభాతవార్త

చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డు లో ఉన్న శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్న సంతర్పణ కార్యక్రమములో బాగంగా శనివారం అయ్యప్ప స్వామి మాలదారులకు బైరెడ్డి పద్మావతి కుమారుడు బైరెడ్డి రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అన్న సంతర్పణ చేశారు. వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్ల వేళల ఉండాలని, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలు,అయ్యప్ప స్వామి ప్రసాదించావాలని అయ్యప్ప స్వామి మాలదారులు, శివదీక్ష మాలదారులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అన్న సంతర్పణ నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్, సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్, కళ్ళెం నాగరాజు, చెవగోని మహేష్, వరగంటి వెంకటేష్, స్వాములు మార్గం శేఖర్ యాదవ్, అందోజు సన్నిధ్ చారి, పోల్డాస్ రాజు, తోర్పునూరి సాయి,



సాయిలు, శివ ప్రసాద్, ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి, ఆలయం కమిటి మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తిలో తేమ శాతం ను 12 కు పెంచాలి మార్కెట్ చైర్మన్ ఉబ్బు

చౌటుప్పల్, నవంబర్ 15 ప్రభాతవార్త

పత్తి పంట ప్రేమ శాతం ఏడు నుంచి 12 శాతానికి పెంచాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కోరారు. శనివారం జరిగిన చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశానికి చైర్మన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చర్చించి తీర్మానాలు చేశారు. ప్రేమ శాతం ఏడుగ నిర్ణయించడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున తేమ శాతం 12 కు పెంచాలని, ఖాళీగా ఉన్న పట్టర్ మడిగలకు ప్రభుత్వం నిర్ణయించిన ధరను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ



కమిషనర్ ను కోరుతూ సభ్యులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ముత్యాల నాగరాజు, వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ రఘుమా రెడ్డి, మార్కెట్ కార్యదర్శి వి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ లక్ష్యం

మార్కెట్ చైర్మన్ వెంకటయ్య

చౌటుప్పల్, నవంబర్ 15 ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. మండలంలోనితూప్రాన్ పేట గ్రామంలో నూతనంగా చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులకు మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ తో కలిసి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం గ్రామ పంచాయతీ నిధులతో రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, గ్రామ స్పెషల్



ఆఫీసర్ ముత్యాల నాగరాజు, గ్రామ మాజీ సర్పంచ్ చక్రం జంగయ్య, మాజీ ఉపసర్పంచ్ ఏనుగు బాలమణి మాధవరెడ్డి, స్థానిక పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, బోయ దేవేందర్, మునుకుంట్ల నరసింహా గౌడ్, మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

చౌటుప్పల్, నవంబర్ 15 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపలిటీలోని తాళ్లసింగారం గ్రామ 2వ వార్డులో ఇటీవల మరణించిన మట్టపల్లి యాదయ్య కుటుంబానికి గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ శనివారం 100 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ, ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం, నాయకులు దొనకొండ బాలయ్య, బొంగు లక్ష్మయ్య, దొనకొండ శీను, మట్టపల్లి యాదగిరి, నాగిళ్ల భూపాల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలమర్రిలో భక్తిశ్రద్ధలతో లక్ష బిల్వార్చన

సూర్యాపేట టౌన్, నవంబర్ 15, ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో నెలకొని ఉన్న చారిత్రాత్మక శివాలయాలైన ఎరకేశ్వర స్వామి, నామేశ్వర స్వామి దేవాలయాల్లో కార్తీక మాసోత్సవాల్లో భాగంగా శనివారం లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా పంచామృతలతో స్వామివారికి రుద్రాభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు చేసిన తర్వాత వంశపారంపర్య అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ, సాయి శర్మలు భక్తులకు తీరిక ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శివ అయ్యప్ప ఆంజనేయ స్వామి దీక్ష స్వాములు భజనలు చేశారు.

## జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ వెంకటరమ

ప్రభాతవార్త,

నడిగూడెం,(సూర్యాపేట)



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ పెండెం వెంకట రమణ శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లాలో ప్రోగ్రాం అధికారిగా పనిచేసి పదోన్నతి పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను కారా ్యలయ సిబ్బంది పరిచయం చేసుకొని ఘనంగా సన్మానించారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ ఉద్యోగ అవకాశాలు

నవంబర్ 15 కాజీపేట్ మండల్ (ప్రభాత వార్త)

నిరుద్యోగ యువతి యువకులు ఆర్థిక ఇబ్బందులలో ఉండి,ఉన్నత చదువులు చదువుకోలేక పదవ తరగతి,ఇంటర్ విద్యలోనే ఆగిపోయి అపద పొంచివున్న పనులవైపు పరిశ్రమల వైపు, దినసరికూలి పనులవైపు వెళ్లతున్నారు.చాలా మంది మహిళలు వివాహం తర్వాత చదువుకోలేకపోతున్నారు.ఈ అవకాశం లేక వంటింటికి పరిమితం అవుతున్నారు.కాని ఉద్యోగం చేస్తూ,మంచి జీవితం కొనసాగించాలని కొరుకుంటు వుంటారు. అలాంటి ఆర్థికంగా వెనుకబడిన వారు కోసం (హెచ్.హెచ్.హెచ్ ఫౌండేషన్)ఆధ్వర్యంలో 10వతరగతి అపైన చదువులు చదివిన వారికి ఉచిత ఉద్యోగ నైపుణ్య శిక్షణగా, హాటల్ మేనేజమెంట్ కోర్సు,కంప్యూటర్ శిక్షణ స్కిల్స్, కోర్సు, స్పోకెన్ ఇంగ్లీష్, ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది .10 తరగతి ఆపై అర్హత 18 నుండి 30 సం వయస్సులోపు వున్న యువతీ యువకులకు ఎవరైనా దీనికి అర్హులు. శిక్షణ కాలం 45రోజుల కోర్సు అనంతరం. సర్టిఫికేట్ తో పాటు,100!! ఉద్యోగా అవకాశాలు కల్పిస్తున్న సంస్థ .ఈ శిక్షణాశిబిరం.కాజీపేట్,ఫాతిమానగర్,పాస్టల్ సెంటర్ నందు గత 2 సంవత్సరాలుగా దాదాపు 300 మందికి శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు వరంగల్, హైదరాబాద్ నగరంలో ఇప్పించాము.ఆసక్తి గలవారు ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా,కోరుతున్నాము, త్వరలోనే నూతన బ్యాచ్ ప్రారంభం కాబోతున్నది.ఆసక్తి గల నిరుద్యోగ,యువతి,యువకులు,ఫోన్ నెంబర్,7093623193 సంప్రదించగలరు.సంస్థ శిక్షకులు ఆర్.స్రవంతి ఈ క్రింది నెంబర్లో సంప్రదించాలని వారు కోరారు.

## జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరణ

**జాజిరెడ్డిగూడెం, నవంబర్ 15 (ప్రభాత వార్త)**

స్వాతంత్ర్య పోరాటం కంటే ముందే ఆవిర్భవించి, అనేక సామాజిక రుగ్మతలపై నిరంతరంగా పోరాటాలు నిర్వహించిన ప్రజానాట్యమండలికి గొప్ప చరిత్ర ఉందని సూర్యాపేట జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న తెలిపారు. శనివారం అర్వపల్లిలో నిర్వహించిన ప్రజానాట్యమండలి జిల్లా మహాసభల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాక్షరతా ఉద్యమ సమయంలో ఐదువేల మంది కళాకారులను భాగస్వాములను చేసి వయోజనులకు విద్యను అందించిన ప్రజానాట్యమండలి, 1991 నుంచి నేటి వరకు అనేక సామాజిక-సాంస్కృతిక పోరాటాలు చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. డిసెంబర్ 4, 5 తేదీల్లో సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే



ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలను, అలాగే ఈ నెల 18న తుంగతుర్తిలో జరుగనున్న పి.ఎన్.ఎం. డివిజన్ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు బూర్గుల ప్రభాకర్, పిడమర్తి అశోక్, పూర్వ నాయకులు ఈదుల వీరపాపయ్య, శ్రీను, యాదగిరి వెంకటేశ్వర్లు, నజీర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**మాజీమంత్రి స్థానిక శాసనసభ్యులు జగదీష్ రెడ్డి**

**సూర్యాపేట టౌన్, నవంబర్ 15, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఇటీవల నియోజకవర్గం వ్యాప్తంగా పలు రకాల ప్రమాదాలు, అనారోగ్యంతో వైద్య సేవలు పొందిన 81 మంది లబ్దిదారులకు శనివారం ఆయన సంబంధిత చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, వై వెంకటేశ్వర్లు, మాజీ జడ్పిటిసి జీడి భిక్షం, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పాలనలోనే పేద ప్రజలకు లబ్ధి చేకూరు

**తుంతుంగతుర్తి . నవంబర్ 15. ప్రభాతవా**

కాంగ్రెస్ పాలనతోనే ప్రజా పాలన ప్రజలకు లబ్ది అందుతుందని స్థానిక ఎమ్మెల్యే మందల సామేలు అన్నారు .శనివారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికి రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ ,ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం . పేదలకు సన్న బియ్యం. 500 రూపాయలకేగ్యాస్ సిలిండర,లాంటి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని అన్నారు .జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పనితీరు నచ్చి ప్రజలు భారీ ఎత్తున మెజార్టీ ఇచ్చి ప్రతిపక్షాలకు దిమ్మతిరిగే సమాధానం చెప్పినరని ఈ విజయంతో బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలకు దిమ్మతిరిగిపోయిందని అన్నారు. అనంతరం తుంగతుర్తిలో నిర్మాణం చేపడుతున్న గ్రామపంచాయతీ భవన పనులను పరిశీలించారు . అలాగే ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషు కుమారు, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ,రేగటి రవి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, రాంబాబు ,మల్లేష్ ,అనిల్, అజయ్ కుమార్,దాయం ఝాన్సీ రెడ్డి ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభాలకు హాజరైన జిల్లా బిఆర్ఎస్ నాయకులు దావుల వీరప్రసాద్ యాదవ్

**జాజిరెడ్డిగూడెం నవంబర్ 15 (ప్రభాతవార్త)**



జిల్లాలో రెండు కుటుంబాలలో జరిగిన వివాహ వేడుకలకు జిల్లా బిఆర్ఎస్ నాయకులు దావుల వీరప్రసాద్ యాదవ్ హాజరవడం గ్రామాల్లో హర్షాతిరేకాన్ని కలిగించింది. మొదటగా జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామానికి చెందిన పెరబోయిన వినయ్ – శ్రావణిల వివాహ మహోత్సవానికి వీరప్రసాద్ యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొత్త దంపతులు ప్రేమ, సౌభాగ్యంతో నిండిన జీవితం గడపాలని శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తరువాత నకిరేకల్ పట్టణంలోని లక్ష్మీ నారాయణ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన శివకుమార్ – శివానిల వివాహానికి కూడా వీరప్రసాద్ యాదవ్ హాజరై జంటను ఆశీర్వదించారు. ఈ వేడుకను మాజీ ఎంపీపీ మన్నె రేణుక-లక్ష్మీ నర్సయ్య యాదవ్ కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. రెండు కార్యక్రమాల్లోనూ ప్రజలతో కలిసిమెలిసి మాట్లాడిన వీరప్రసాద్ యాదవ్, గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల్లో తమ సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని పేర్కొన్నారు. వధూవరుల కుటుంబాలు వీరప్రసాద్ యాదవ్ హాజరుకి ధన్యవాదాలు తెలిపారు.

## కుల, మతోన్మాద విద్వేషాలతో విజయం సాధించిన ఎన్ డి ఏ కూటమి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి**

**సూర్యాపేట టౌన్, నవంబర్ 15, ప్రభాతవార్త:**




కుల, మతోన్మాద విద్వేషాలతో బీహార్ లో ఎన్డీఏ కూటమి విజయం సాధించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ నేతలు మతోన్మాద, కులతత్వ విద్వేషాలతో ప్రజల మధ్య చీలికలు తీసుకువచ్చి సమీకరణ ఎత్తుగడల ద్వారా ఎన్డీఏ లబ్ది పొందిందని ఆమె విమర్శించారు. దుర్మార్గమైన ఈ ఎత్తుగడలకు కార్పోరేట్ మీడియా మరింతగా పెంచి పోషించి, మహ గట్ బంధన్ లేవనెత్తిన ప్రజా సమస్యలను నితీష్ సర్కార్ నేరుగార్చిందని విమర్శించారు. పాలక సంకీర్ణ కూటమి (ఎన్డీఏ) మొత్తంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకుందని, అనేక రకాలుగా అవకతవకలకు పాల్పడుతూ పెద్ద మొత్తంలో డబ్బు, మద్యం వెదజల్లిందని విమర్శించారు. దేశంలో బిజెపి రాజ్యాంగ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని, ఈ విధంగానే అక్రమ పద్ధతిలో బిజెపి బీహార్ ఎన్నికల్లో విజయం సాధించింది అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కో లిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిల్లపల్లి నరసింహారావు, పులుసు సత్యం పాల్గొన్నారు.

## ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి ఆశీర్వాదంతో అర్ ఎస్ ఫంక్షన్ హాల్లో వినయ్-శ్రావణి వివాహం

**జాజిరెడ్డిగూడెం నవంబర్ 15 (శనివారం)**



జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని అర్ ఎస్ ఫంక్షన్ హాల్లో అర్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మేకల రాంబాబు మేనల్లుడు వినయ్-శ్రావణిల వివాహం శనివారం ఆనందంగా, వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి హాజరైన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నర్సయ్య, సూర్యాపేట జిల్లా డి సి సి ఉపాధ్యక్షుడు దరూరి యోగానంద చార్యులు, తుంగతుర్తి నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు !! అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి కూడా వివాహ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్ గౌడ్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, పెన్ పహాడ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య శివ నాయక్, అలాగే కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, జమండ్ల సత్యనారాయణ, మూల ఎల్లయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు. వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు భారీగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**పి ఎస్ యు.**

**మిర్యాలగూడ,నవంబర్ 15. ప్రభాతవార్త:**



సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు కేజీబీవీ లలో పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లులు, ఉపకార వేతనాలతో పాటు విద్యారంగ సమస్యలపై తక్షణమే పరిష్కారం అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్) ని ప్రోగ్రెసివ్ స్టూడెంట్ యూనియన్ ( పి ఎస్ యు ) కోరింది. మిర్యాలగూడ నుండి తుంగపాడు ఆదర్శ పాఠశాలకు బస్సు సౌకర్యం కల్పించాలని తమ యూనియన్ ఆధ్వర్యంలో పలుమార్లు అధికారులకు విన్నవించామని, ఆదర్శ పాఠశాల వరకు బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులు ఆదేశించినందుకు శని వారం ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ని కలిసి యూనియన్ పరంగా కృతజ్ఞతలు తెలిపినట్లు సంఘం జిల్లా కన్వీనర్ నల్లగంతుల అజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ సజ్జల రవీందర్ రెడ్డి, యూనియన్ పట్టణ కన్వీనర్ రవికుమార్, అజయ్, సాయి తదితరులున్నారు.

## తిమ్మాపురం సూర్య క్షేత్రంలో రేపు కార్తీకమాస వనభోజనాలు

**జాజిరెడ్డిగూడెం నవంబర్ 16 (ప్రభాత వార్త)**



జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలో గల తెలంగాణలోని మొట్టమొదటి సూర్య దేవాలయం అయిన అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని రేపు ఆదివారం ప్రత్యేక వనభోజనాలు నిర్వహించనున్నట్లు క్షేత్ర వ్యవస్థాపకులు తెలిపారు. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు కార్తీకమాసంలో ఈ పవిత్ర క్షేత్రానికి విచ్చేసి సూర్యనారాయణ స్వామివారి దర్శనం, తీర్థప్రసాదాలను స్వీకరించడం సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈసారి కూడా భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరుతూ క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు రజిత జనార్ధన్ ఆహ్వానం పలికారు.

## బహిరంగ సభను జయప్రదం చేయండి

ధనుంజయ నాయుడుమోతె నవంబర్ 15 ప్రభాత వార్త... డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతవార్షికోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ మాత్రమే 100 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రయాణం చేసిన పార్టీ అని, తెలంగాణ సాయుధ పోరాటం నుంచి కార్మిక-రైతు హక్కుల వరకు అన్ని ఉద్యమాల్లో ముందున్నదని ఆయన తెలిపారు. మూడు నల్ల చట్టాల రద్దుకు రైతు ఉద్యమానికి దిశానిర్దేశం చేసినదే కమ్యూనిస్టు పార్టీయేనన్నారు. గ్రామ గ్రామాన ప్రచారం చేసి ఐదు లక్షల మందితో సభను విజయవంతం చేయనున్నామని, వామపక్ష-అభ్యుదయ వాదులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ..

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త:**

మున్సిపల్ కేంద్రంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తమ అధికారాలను సమర్థవంతంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వంగూరి పాండు, డైరెక్టర్ వంగూరు స్వాతి, ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతి ఆసుపత్రి సంచలనం..

.తక్కువ బరువుతో జన్మించిన శిశువులకు అధునాతన నియోనెటల్ వైద్యం

..జ్యోతి ఆసుపత్రి వైద్యుల ప్రత్యేక చొరవతో 143 మంది చిన్నారుల ప్రాణ రక్షణ

మిర్యాలగూడ, నవంబర్ 15 ప్రభాతవార్త

తక్కువ బరువుతో జన్మించిన శిశువులకు అధునాతన నియోనెటల్ వైద్య సేవలు మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ మువ్వా రామారావు, డాక్టర్ జీవన జ్యోతిలు శనివారం తెలిపారు. తమ ఆసుపత్రిలో ఏడాది క్రితం ప్రారంభించిన నవజాత శిశు సంరక్షణ (నియోనేటల్ ఇంటెన్సివ్ కేర్) కేంద్రం విశేష ఫలితాలు సాధించినట్లు వారు పేర్కొన్నారు. నెలలు నిండని, తక్కువ బరువుతో పుట్టిన 143 మంది శిశువుల ప్రాణాలను రక్షి ంచడంలో ఈ కేంద్రం వైద్య బృందం సత్ఫలితాలు సాధించి నట్లు పేర్కొన్నారు. గత 30నెలల కాలంలో కిలో కంటే తక్కువ బరువున్న 32 శిశువుల్లో 28 మందిని, 1 నుండి 1.5 కిలోల బరువున్న 37 మంది శిశువుల్లో 35 మందిని, కిలోన్నర నుండి 1.750 గ్రాముల బరువుతో జన్మించిన 80 మంది శిశువులలో ఒక్క మరణం కూడా లేకుండా వారిని కాపాడినట్లు తెలిపారు. డా. వేణుగోపాల్ రెడ్డి,!!డా. మనోగ్న కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ల పర్యవేక్షణలో నియోనేటాలజిస్టులు విశేష సేవలు



అందించినట్లు పేర్కొన్నారు. ప్రతి శిశువు ప్రాణం చాలా విలువైనదని, తక్కువ బరువు తో పుట్టిన ప్రతి శిశువు నుంచి ఒక కొత్త కొత్త పాఠం నేర్చుతుందన్నారు. ఆధునిక వైద్య సౌకర్యాలు, అంకితభావం కలిగిన బృందంతో పుట్టిన ప్రతి శిశువు ప్రాణాలని కాపాడడానికి కృషి చెస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్య సేవలో భాగంగా!!సర్ఫాక్టెంట్ థెరపీ, వెంటిలేటర్, సెంట్రల్ లైన్ మేనేజ్మెంట్, ఐ సీ డీ ట్రీట్మెంట్, పుట్టుకామెర్ల కి ఫోటోథెరపీ వంటి అధునాతన వైద్య సౌకర్యాలతో 24 గంటలు వైద్య నిపుణుల పర్యవేక్షణలో పనిచేస్తోందన్నారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే సామేలు

నూతన కార్యాలయాల నిర్మాణానికి భూమి పూజఇండస్ట్రియల్

పార్కు నిర్మాణానికి రైతులు సహకరించాలి.

అడ్డగూడూరు, నవంబర్ 15 ప్రభాతవార్త:



ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం అడ్డగూడూరు మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీవో, కార్యాలయాల భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజల సౌకర్యార్థం కొరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో రూ.10 కోట్ల వ్యయం నూతన భవనాలకు శంకుస్థాపన చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలవకుంటే ఇసుక లారీలు మోతతో ఏరు ఎడారిగా మారేది అన్నారు. బిక్కేరువాగులో గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన 6 చెక్ డ్యామ్‌లను పూర్తి చేయిస్తే 12వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. అతి త్వరలో బునాదిగాని కాల్వ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మరో వారం రోజుల్లో పట్టణ కేంద్రంలో ఐటిఐ కళాశాలకు శంకుస్థాపన చేస్తామన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను నియోజకవర్గానికి తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానన్నారు. డి.రేపాక గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణానికి రైతులు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఇండస్ట్రియల్ పార్కు నిర్మిస్తే వందలాది మంది యువకులకు ఉపాధి లభిస్తుందన్నారు. భూమిని కోల్పోయే రైతులకు మార్కెట్ ధర కంటే ఎక్కువ పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ముందుగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న అడ్డగూడూరు మండలానికి అద్దె గదులతో అధికారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నూతన భవన నిర్మాణ పనులు తొమ్మిది నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విమల వెంకటేష్, వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జోజి, ఆర్అండ్‌బీ ఎస్ఈ రాంబాబు, ఈఈ సరితరాణి, డీఈ సురేందర్, ఏఈ స్వామి, తహశిల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ శంకరయ్య, ఎస్సై వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విద్యాసాగర్, సోమయ్య, ఏవో పాండురంగ చారి, ఎంపీఓ ప్రేమలత, ఏపిఎం కళావతి నాయకులు సత్యనారాయణ, సందీప్ రెడ్డి, సోమిరెడ్డి, రవీందర్, రమేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్

## రాజీద్వారా 1199 కేసులు పరిష్కారం

భువనగిరి రూరల్ నవంబర్ 15 ప్రభాతవార్త




:జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ఆవరణలలో శనివారం ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణములో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఎ.జయరాజు ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటుచేసి కక్షి దారులకు తగిన న్యాయ సలహాలు, సూచనలు ఇవ్వటానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. అదాలత్ ద్వారా చిన్న తగాదాలను రాజీ చేసుకొని స్నేహపూర్వక వాతావరణములో జీవించాలని సూచించారు. జిల్లా పరిధిలో ఏర్పాటుచేసిన 8 లోక్ అదాలత్ బెంచీల ద్వారా శనివారం1181 క్రిమినల్ ,2 సివిల్,16 సైబర్ క్రైమ్ కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. కేసుల పరిష్కారానికి జిల్లాలోని న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు యంత్రాంగం చేసిన కృషి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా, పోక్సో కోర్ట్ ప్రత్యేక అదనపు జిల్లా న్యాయమూర్తి మిలింద్ కాంబ్లె, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్యామ్ సుందర్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ జి.స్వాతి, ప్రభుత్వ న్యాయవాదులు, ఎ పి పి ఒలు సౌజన్య, చంద్రశేఖర్, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వి వి గౌడ్ , కార్యదర్శి బొల్లేపల్లి కుమార్, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు కె గోపాల్ రావు, రాజశేఖర్ రెడ్డి, మట్ట వెంకటేశం,కక్షి దారులు,పోలీసు యంత్రాంగం, కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ

కార్యక్రమాన్ని ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలనిఅధికారులను

ఆదేశించిజిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 15



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై శనివారం ఆమె గృహనిర్మాణ శాఖ పీడీ, ఆర్డీవోలు, తహసిల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో దాదాపుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయ్యాయని ,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా పంపిణీ చేయాలని అన్నారు .ఇందులో భాగంగా బుధవారం నాటికి లబ్ధిదారుల జాబితాలను రూపొందించాలని, లబ్ధిదారులు ఎక్కువగా ఉన్నచోట శుక్రవారం లాటరీ ద్వారా ఎంపిక చేయాలని, ఎంపికైన లబ్ధిదారులకు ఇండ్లను పంపిణీ చేసేందుకుగాను శనివారం నాటికి ప్రొసీడింగ్స్ సిద్ధం చేయాలని, సంబంధిత శాసనసభ్యుల సమ్మతితో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా మంత్రుల ద్వారా లబ్ధిదారులకి ఇండ్లను పంపిణీ చేసే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో ఎలాంటి ఆరోపణలకు తావివ్వకుండా, జీవోలోని నియమ, నిబంధనల ప్రకారం ప్రక్రియ మొత్తం నిర్వహించాలని, ప్రత్యేకించి లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసే కార్యక్రమం మొత్తం వీడియోగ్రఫీ చేయించాలని అన్నారు. గృహ నిర్మాణ శాఖ పీడీ తోపాటు, ఆర్డీవోలు లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షి ంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా మండలాల వారిగా పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, తయారు చేయాల్సిన ప్రొసీడింగ్స్, తదితర అంశాలపై మాట్లాడారు. కొన్ని ఇళ్లకు ఇదివరకే ప్రభుత్వం చెల్లింపులు చేయడం జరిగిందని, లబ్ధిదారులకు కేటాయించిన తర్వాత తక్కిన బ్యాలెన్స్ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాలోనే నేరుగా జమ చేయడం జరుగుతుందని ,ఈ విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేయాలని ఆమె గృహ నిర్మాణ శాఖ పి డి రాజ్ కుమార్ ను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరిని భాగస్వామ్యం చేయాలని ఆమె ఆదేశించారు. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, తాసిల్దారులు పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ లక్ష్యం

మార్కెట్ చైర్మన్ వెంకటయ్య

చౌటుప్పల్, నవంబర్ 15 ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. మండలంలోనితాళ్ళసింగారం పేట గ్రామంలో నూతనంగా చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులకు మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ తో కలిసి శనివారం అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం గ్రామ పంచాయతీ నిధులతో రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, గ్రామ స్పెషల్ ఆఫీసర్ ముత్యాల నాగరాజు, గ్రామ మాజీ సర్పంచ్ చక్రం జంగయ్య, మాజీ ఉపసర్పంచ్ ఏనుగు బాలమణి మాధవరెడ్డి, స్థానిక పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, బోయ దేవేందర్, మునుకుంట్ల నరసింహ గౌడ్, మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, మర్రిగూడెం, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్, గుర్రంపోడు, దామరచర్ల, అడవిదేవులపల్లి, నార్కెట్‌పల్లి

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# రాజీపడిన కేసులలో అప్పీలు చేసుకునే అవకాశం లేదు

**నిర్దోషికి శిక్ష పడకుండా ఉండటానికే న్యాయ వ్యవస్థ !**

**!జడ్జిలు మారుతి ప్రసాద్, ఆయేషా సరీనా**

*హుజూర్ నగర్ క్రైమ్ , నవంబర్ 15 , ప్రభాతవార్త:*

వందమంది దోషులు శిక్ష నుండి తప్పించుకున్నా పర్వాలేదు కానీ ఒక్క నిర్దోషి కూడా శిక్షి ంప పడకూడదనేది సహజ న్యాయ సూత్రమని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లు పేర్కొన్నారు. శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్ లో వారు కక్షి దారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిందారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి దోషా కాదా అని తేల్చుడానికి సుదీర్ఘమైన న్యాయ ప్రక్రియను కొనసాగించవలసి ఉంటుందని అందువల్ల న్యాయస్థానంలో కేసులలో తీర్పులు వెలవడడానికి కాలయాపన జరుగుతుందని వారు తెలిపారు. ఒక వ్యక్తి మీద నిందారోపణ రుజువైతే తప్ప శిక్షి ంచడం సాధ్యం కాదన్నారు. ఏడాదికి



ఏడాది కేసుల సంఖ్య విపరీతం గా పెరుగుతుండటం అందుకు అనుగుణంగా జడ్జీల సంఖ్య న్యాయ శాఖ సిబ్బంది సంఖ్య పెరగకపోవడం కూడా పెండింగ్ కేసుల భారం పెరగడానికి ముఖ్య కారణమైందన్నారు. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి త్వరితగతిన సత్వర న్యాయం పొందడానికి లోక్ అదాలత్ లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు . లోక్ అదాలత్ లో రాజీ పడడం మూలంగా కక్షి దారుల సమయం, డబ్బు ఆదా కావడంతో పాటుగా కక్షి దారుల మధ్య కక్షలు కార్పన్యాలు వైదొలగి స్నేహ సంబంధాలు ఏర్పడతాయన్నారు. అలాగే కేసును కోర్టులో దాఖలు చేసే సమయంలో కక్షి దారుడు కోర్టుకు చెల్లించిన కోర్టు ఫీజును లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవడం మూలంగా తిరిగి పొందవచ్చునన్నారు. అలాగే రాజీపడిన కేసులలో అప్పీలు చేసుకునే అవకాశం లేదని లోక్ అదాలత్ తీర్పే అంతిమమైన తీర్పుని న్యాయమూర్తులు వివరించారు. ఈ లోక్ అదాలత్ లో 48 క్రిమినల్ కేసులు, 1 సివిల్ కేసులు రాజీ కాగా వాటిని కొట్టివేస్తూ న్యాయమూర్తులు తీర్పులు వెలువరించారు. అలాగే వివిధ కేసులలో నిందితులు న్యాయమూర్తుల ఎదుట తమ తమ నేరాలను అంగీకరించడంతో రూ 1.77.100 లు జరిమానా గా విధించి జరిమానా పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు చక్రాల వెంకటేశ్వర్లు, షేక్ సైదా హుస్సేన్, సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, శ్రీను నాయక్, పిడమర్తి చంద్రయ్య, జుట్టుకొండ సత్యనారాయణ, రామినేని వెంకటేష్, భూక్య నాగేశ్వరరావు, వట్టికూటి అంజయ్య, అడవి రాముడు, న్యాయశాఖ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామాపురం లో ఘనంగా బాలల దినోత్సవం



*మేళ్లచెరువు నవంబర్ 15 ప్రభాతవా*

మ్తండలంలోని రామాపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం శనివారం బాలల దినోత్సవ కార్యక్రమాలు, స్వపరిపాలన దినోత్సవం, ఆటల పాటల పోటీల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు భూక్యా రాములు నాయక్, గంధం రంగారావు తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు స్కూల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## స్వామివారికి సహస్రనామ ఫలపుష్పార్చన..



*హుజూర్ నగర్ రూరల్ , నవంబర్ 15,*

ప్రభాతవార్త మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్షీ ్మనరసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో శనివారం బహుళ ఏకాదశి సందర్భంగా స్వామి వారికి సహస్రనామ ఫల పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కర్కాల గూడెం గ్రామానికి చెందిన అంకతి నాగేందర్ రావు, శివ జ్యోతి దంపతులు, అన్నప్రసాధ వితరణ కార్యక్రమాన్ని బిట్టు గౌతమ్, సత్య శ్రీ దంపతులుచేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ లక్ష ్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, సాంబయ్య, యరగాని వీరస్వామి, సురభి సైదులు, ప్రదీప్ కుమార్, పర్వతాలు, ప్రేమ్ కుమార్, నరేందర్, మహేష్ కుమార్, ఆలయ సిబ్బంది కిరణ్ గౌడ్, రమేష్, ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వృత్తిలో రాణించాలంటే నిరంతరం పట్టుదలతో కృషి చేయాలి

*హుజూర్ నగర్ క్రైమ్ , నవంబర్ 15 , ప్రభాతవార్త:*

న్యాయవాది అనునిత్యం అధునాతన చట్టాలను గ్రంథాలను చదువుతూ విజ్ఞానాన్ని పెంపొందించు కుంటూ నిత్య విద్యార్థిగా కొనసాగాలని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్షీ ్మ శారద, హుజూర్ నగర్ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లు ఆకాంక్షి ంచారు. పట్టణానికి చెందిన పండ్ల నాగరాజు న్యాయవాదిగా రాష్ట్ర బార్ కౌన్సిల్ నందు నమోదు చేయించుకొని హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ నందు నూతనంగా సభ్యత్వం పొంది న్యాయవాదిగా తన ప్రాక్టీస్ ను ప్రారంభించిన సందర్భంగా బార్ అసోసియేషన్ హాల్ నందు జరిగిన పరిచయ కార్యక్రమం లో వారు న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడారు. నూతనంగా ప్రాక్టీస్ లోకి వచ్చిన న్యాయవాదులు



భావ వ్యకీకరణ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని , సీనియర్ న్యాయవాదు ల నుండి వృత్తిపరమైన మెలకువలు నేర్చుకుంటూ న్యాయవాద వృత్తిలో రాణించాలని అన్నారు . వృత్తిలో రాణించాలంటే నిరంతరం పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. న్యాయవాద వృత్తి చాలా గౌరవ ప్రదమైనదని సమాజంలో న్యాయవాదులకు అత్యంత గౌరవ ప్రతిష్టలు ఉన్నాయని వాటిని అలాగే కొనసాగించడానికి యువ న్యాయవాదులు కృషి చేయాలని వారు కోరారు. బాధితుల తరఫున చక్కగా వాదించి వారికి త్వరితగతిన న్యాయం అందేలా యువ న్యాయవాదులు కృషి చేయాలనీ, అలాగే కక్షి దారుల పట్ల స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడి వారు పెట్టుకున్న కేసులలో లోక్ అదాలత్ లో రాజీపడి ప్రశాంత జీవనం గడపడానికి వారిని చైతన్యవంతం చేయాలని న్యాయమూర్తులు కోరారు. నూతనంగా న్యాయవాదిగా తన ప్రాక్టీస్ ను ప్రారంభించిన యువ న్యాయవాది పండ్ల నాగరాజు మాట్లాడుతూ గౌరవ న్యాయమూర్తుల సలహాలు సూచనలు శిరసా వహించి న్యాయవాది గా బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేకూర్చుడానికి తన శాయశక్తుల ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఆట పాటతో విద్యార్థులకు అవగాహన

*గరిడేపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త :*

మాదకద్రవ్యాలు తో నేటి యువత ఎలా చెడిపోతున్నారో అనే విషయంపై ఆటపాట ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండల పరిధిలోని



కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ సువర్ణ అధ్యక్షతన శనివారం విద్యార్థులకు ఆటపాట ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా కళాకారుడు బాదే నరసయ్య మాదక ద్రవ్యాలతో ఎటువంటి అనర్థాలు జరుగుతాయని మాట ఆట పాట తో వినిపిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. గంజాయి డ్రగ్స్ తో నేటి యువత పెడదారి పడుతుందని, వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన వ్యక్తం చేశారు. విద్యార్థులందరూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సెల్ ఫోన్ లో ఉన్న యాప్ ల ద్వారా ఎంతమంది పిల్లలు చెడిపోతున్నారని, భవిష్యత్తుని నష్టపోతున్నారని తెలిపారు. కష్టపడి చదువుకుంటే విద్యార్థుల భవిష్యత్తు మంచిగా ఉంటుందని, ప్రతి ఒక్క విద్యార్థి చదువు పైనే దృష్టి పెట్టాలని కోరారు. పరీక్షలో ఫెయిల్ అయినా, చదువు అనంతరం ఉద్యోగం రాకపోయినా, ప్రేమించిన అమ్మాయి నిరాకరించిన యువత ఆత్మహత్యకు పాల్పడటం సరైనది కాదన్నారు. జీవితంలో ఎదురైన సమస్యలను ఎదుర్కొంటూ ముందుకు సాగాలని కోరారు. ప్రతి ఒక్కరు ప్రకృతిని కాపాడుకోవాలని పర్యావరణాన్ని రక్షి ంచాలనే అంశాలతో పాటు ఇతర విషయాలపై పాట రూపంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, సతీష్, మంగమ్మ, శైలజ, నాగేశ్వరరావు, రామారావు, అశ్విని అంబేద్కర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కుమ్మరి సంఘం కమిటీలు

*రాజాపేట, నవంబర్ 15, ప్రభాతవార్త :*

మండలం లోని అన్ని గ్రామాలలో కుమ్మర సంఘం కమిటీలను ఎన్నుకున్నట్లు మండల కన్వీనర్ బోనాల వెంకటేశం శనివారం తెలిపారు. రాజపేట చిరుమలపల్లి నాగరాజు, పాముకుట నాగపురి కృష్ణ, జాల కొల్లూరు లక్ష ్మయ్య, సింగారం బోనాల బాలయ్య, కుర్రారం తరిగొప్పుల యాదయ్య, పారుపల్లి కందుకూరి గాలయ్య, బొందుగుల తరిగొప్పుల సిద్దయ్య, సోమారం తవిటి కృష్ణమూర్తి, లక్ష ్మక్కపల్లి యాచారేని విష్ణు, దూది వెంకటాపురం కట్కూరి బాలరాజు, నమిల ఇంద్రపాల రవి, రఘునాథపురం కుందనపల్లి రాములు, చల్లూరు రేణిగుంట రాములు, బేగంపేట గంగాధర్ కిష్టయ్య, నరసాపురం పేరాల మల్లేశం, బసంతపురం కట్కూరి రమేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండల కో కన్వీనర్ కట్కూరు వెంకటేశం, జిల్లా సహాయ కార్యదర్శి నాగపూరి పుల్లయ్య, చల్మలపల్లి లక్ష ్మణ్ తదితరులు ఉన్నారు.

## బీసీ రిజర్వేషన్ల కై జరిగే దీక్ష ను జయప్రదం చేయండి

*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 15, ప్రభాత వార్త :*



బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు కోరుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే న్యాయ పోరాట దీక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు జరిగే బిసి రిజర్వేషన్ల అమలు న్యాయ పోరాట దీక్ష కార్యక్రమంలో బీసీ మేధావులు, ఉద్యోగ సంఘాల నాయకులు, బిసి అనుబంధ సంఘాల నాయకులు, ఇతర ఎస్సీ ఎస్టీ, మైనార్టీ, సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## రాజాపేట లో ఏకాదశి రోజున నగర సంకీర్తన

*రాజాపేట, నవంబర్ 15, ప్రభాతవార్త :*

రాజాపేట మండల కేంద్రంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా శనివారం నగర సంకీర్తన జరిగింది. మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరి రాజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రధాన వీధుల గుండా రాజపేటలోని పలు ఆలయాలను దర్శించుకుంటూ హరే రామ నామ జపం చేస్తూ సంకీర్తన సాగింది. అనంతరం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భావానంద అష్టకం చేశారు. అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలు నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. మంచాల భద్రయ్య, సంధిల భాస్కర్ గౌడ్, బెజుగం శ్రీనివాసులు, నంగునూరు రాజు, నాల్ల శేఖర్, ఉప్పల రమేష్, బిర్రు భాగ్యలక్షి ్మ, నంగునూరు జగదాంబ తదితరులున్నారు. మండలంలోని రేణిగుంట, రఘునాథపురం, చల్లూరు, కాల్వపల్లి గ్రామాలలో కూడా నగర సంకీర్తన జరిగింది.